సాక్షి 24|7

అనంతపురం

ఆదివారం 13-8-2017

ఇదీ పండగ వరుస



అనంతపురం బస్టాండ్‌లో రద్దీ

2లో

సప్తవర్ణ శోభితంగా ఇస్కాన్ ఆలయం



కృష్ణం వందే జగద్గురుమ్


జయ కృష్ణా.. ముకుందా..

మురారీ.. జయ గోవింద బృందా విహారీ.. అంటూ గోకుల నందనుని రాకకు జిల్లాలో ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం కృష్ణాష్టమిని పురస్కరించుకొని అనంతపురం శివారులోని ఇస్కాన్ ఆలయం సప్తవర్ణ శోభితంగా వెలిగిపోతోంది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం


వాటం.. విభిన్నం

✓ కుడి.. ఎడమైతే!



వివరాలు 8,9లో ▸

చిత్రావతి



చిత్రావతి రిజర్వాయర్‌లో అడుగంటిన నీరు

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

నీటి నిల్వ సామర్థ్యం	ప్రస్తుతం నిల్వ నీరు	తాగునీటి పథకాలు	యురేనియం ప్రాజెక్ట్	రోజూ ఆయా ప్రాజెక్ట్‌లు వినియోగించే నీరు
10 టీఎంసీలు	0.175 టీఎంసీలు	4	1	40 క్యూసెక్కులు

చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్(సీబీఆర్)లో నీటి మట్టం రోజురోజుకూ పడిపోతోంది. ధర్మవరం, కదిరి, పులివెందుల మున్సిపాలిటీలతో పాటు సత్యసాయి వాటర్ స్కీం, వైఎస్సార్ కడప జిల్లాలోని యురేనియం ప్రాజెక్ట్‌కు ఇక్కడి నుంచే నీరు అందుతోంది. అయితే నీటి మట్టం అడుగంటడంతో ధర్మవరం, కదిరి మున్సిపాలిటీలతో పాటు సత్యసాయి వాటర్ స్కీం పరిధిలోని గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రమవుతోంది.

2లో

అనంతపురం | ఆదివారం | ఆగస్టు | 13 | 2017 సాక్షి

ఏటీఎంలో నగదు నిల్వలు ఉంచాలి

- లేకపోతే 14న ధర్నా
- సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్



గుంతకల్లు: వరుసగా ప్రభుత్వ సెలవులు రావడం వల్ల నాలుగు రోజులు బ్యాంకులు పనిచేయకపోవడంతో ప్రజలు నగదు లావాదేవీలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి డి. జగదీష్ డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులు ఏటీఎంలలో నా లుగైదు రోజులకు సరిపడా నగదు ఉంచాలన్నారు. లేకపోతే 14వ తేదీ జిల్లా వ్యాప్తంగా ఏటీఎంల వద్ద సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా చేపడతామన్నారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నోట్ల మార్పిడి ద్వారా ఎంతమేర ఆదాయం వచ్చిన వివరాలు తెలుపలేదని, అయితే ప్రభుత్వ ఆదాయం 50 శాతం మేర పడిపోయిందన్నారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.వీరభద్రస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చైనా వస్తువులను దగ్ధం చేసిన వైద్యులు

గుంతకల్లు టౌన్: ప్రతి ఒక్క పౌరుడు చైనా వస్తువులను బహిష్కరించి దేశభక్తిని చాటాలని రైల్వే ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఎండీ.నజీర్‌హుసేన్ పిలుపునిచ్చారు. శనివారం రైల్వే వైద్యులు, సిబ్బంది గాంధీచౌక్ సర్కిల్‌లోని స్పోర్ట్ షాపు వద్ద చైనా వస్తువులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. నజీర్‌హుసేన్ మాట్లాడుతూ మనపై కాలుదువ్వుతున్న చైనాను ఆర్థికంగా దెబ్బతీయాలంటే ఆ దేశ వస్తువులను కొనుగోలు చేయరాదన్నా రు. వైద్యులు ఎస్ఎస్.వర్మ, ఆస్పత్రి సూపరింటెండెంట్ రఫీక్ అహ్మద్, జేకే.వెంకటేశులు, ఖాదర్ పాల్గొన్నారు.

ఇదీ పండగ వరుస

కిక్కిరిసిన అనంతపురం ఆర్టీసీ బస్టాండ్





రెండవ శనివారం మొదలు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల వరకూ వరుసగా నాలుగురోజుల పాటు సెలువులు రావడంతో ఊళ్లకు వెళ్లేందుకు పలువురు విద్యార్థులతో పాటు ఉద్యోగులు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా శనివారం ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు రైల్వే స్టేషన్ వద్ద కూడా ప్రయాణికుల రద్దీ నెలకొంది.

- సాక్షి ఫొటోగ్రాఫర్, అనంతపురం

చిత్రావతి

అడుగంటిన సీబీఆర్

- మూడు మున్సిపాలిటీలో నీటి ఎద్దడి
- వందలాది గ్రామాలకు పొంచిన ముప్పు
- నాలుగు రోజులకోసారి విడుదల
- ఇప్పటికీ మేల్కొనని పాలకులు



నీరు తగ్గిపోవడంతో ధర్మవరం మున్సిపాలిటీకి తాగునీటిని సరఫరా చేసే పంప్‌హౌస్‌కు కాలువ తీసిన దృశ్యం

ధర్మవరం: తాడిమర్రి మండల పరిధిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో అట్టడుగుకు చేరిన నీటి మట్టం ఆందోళన కలిగిస్తోంది. వేలాది గ్రామాలతో పాటు మూడు మున్సిపాలిటీలకు తాగునీటి సరఫరా ప్రశ్నార్థకమవుతోంది. మండల సరిహద్దు, వైఎస్ఆర్ జిల్లా లింగాల మండలం పార్నపల్లి సమీపంలో చిత్రావతి నదిపై 1993లో అనంతపురం, వైఎస్ఆర్ జిల్లాలకు తాగు, సాగునీరు అందించేందుకు 10 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచే సత్యసాయి వాటర్ స్కీం, ధర్మవరం, కదిరి, పులివెందుల మున్సిపాలిటీలకు తాగునీరు సరఫరా అవుతోంది. నాలుగు పంప్‌హౌస్‌లను నిర్మించి ఆయా ప్రాంతాలకు నీటిని తరలిస్తున్నారు. వీటితో పాటు వైఎస్ఆర్ జిల్లా తుమ్మల వద్ద ఏర్పాటు చేసిన యురేనియం ఫ్యాక్టరీకి నీటిని అందించేందుకు మరో సంప్ నిర్మితమైంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రిజర్వాయర్‌లో నీటి మట్టం రోజురోజుకూ తగ్గిపోతోంది. గత ఆరేళ్లుగా వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో సీబీఆర్‌లో నీటి చేరిక అంతంత మాత్రంగానే ఉంటోంది. నెల రోజుల క్రితం 0.870 టీఎంసీలు ఉన్న నీటి మట్టం ప్రస్తుతం 0.175 టీఎంసీలకు చేరుకుంది. ఫలితంగా నీటి మట్టం డెడ్ స్టోరేజీకి పడిపోయింది. ఫలితంగా ధర్మవరం, కదిరి మున్సిపాలిటీలకు నీటిని సరఫరా చేసే పంప్‌హౌస్‌ల లో రాళ్లు తేలాయి. ఈ కారణంగా ధర్మవరం మున్సిపాలిటీకి సంబంధించిన పంప్‌హౌస్ వద్దకు నీటిని మళ్లించేందుకు మున్సిపల్ అధికారులు జేసీబీలతో కాలువలు తవ్వించారు. అదేవిధంగా కదిరి మున్సిపాలిటీ పంప్‌హౌస్‌కూ కాలువ తీస్తున్నారు. ప్రస్తుతం ఆయా మున్సిపాలిటీలకు సరఫరా అవుతున్న నీరు కూడా రంగు తేలడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటి వరకు మూడు రోజులకోసారి నీరు సరఫరా అవుతుండగా.. ఇప్పుడు నాలుగు రోజుల కోసారి పంపిణీ చేస్తుండటం గమనార్హం.

నీటి కొరతతో ఇక్కట్లు

నెల రోజులుగా నీటి కొరత ఏర్పడింది. మున్సిపాలిటీ నీళ్లు నాలుగు రోజులకోసారి వస్తున్నాయి. అదీ గంట సేపు కూడా రాకపోవడంతో చాలా సమస్యగా ఉంటోంది. వర్షాకాలంలో ఇలాంటి పరిస్థితి ఇదే మొదటిసారి. విధిలేని పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నాం.

– లక్ష్మీదేవి, ఇందిరానగర్, ధర్మవరం

కలుషిత నీరు వస్తోంది

కుళాయిల ద్వారా వచ్చే నీరు పాచిపట్టి వాసన వస్తోంది. పచ్చటి రంగులో వస్తున్న నీటిని చూస్తే భయమేస్తోంది. ఈ నీటిని రోజు వారీ కార్యక్రమాలకు వాడాలన్నా ఆలోచించే పరిస్థితి. ఫిల్టర్ పాయింట్‌లో నీటిని సక్రమంగా శుద్ధి చేయట్లేదు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

– దుర్గాభవాని, సుందరయ్య నగర్, ధర్మవరం

వాటా నీరు రాకపోవడంతోనే సమస్య

హెచ్ఎల్‌సీ నుంచి వాటా నీరు రాకపోవడంతోనే సమస్య తలెత్తుతోంది. వాస్తవానికి టీబీ డ్యాం నుంచి తాగునీటి కోసం 4.4 టీఎంసీలు, సాగునీటికి 0.6 టీఎంసీల నీటిని కేటాయించాల్సి ఉండగా.. 1.5 నుంచి 2 టీఎంసీలు మాత్రమే వదులుతున్నారు. మూడు మున్సిపాలిటీలకు, సత్యసాయి వాటర్ స్కీంకు రోజూ నీరు ఇక్కడి నుంచే సరఫరా అవుతుంది. ఈ నెల 22న నిర్వహించే కృష్ణా ట్రిబ్యునల్ సమావేశం తర్వాతే నీటి విషయంలో స్పష్టత వస్తుంది.

– ఖాదర్ వలి, ఏఈ సీబీఆర్, పార్నపల్లి

ప్రైవేటు ట్రావెల్స్‌పై ఆర్టీఏ అధికారుల కొరడా

- ఇతర రాష్ట్రాలకు చెందిన నాలుగు బస్సులు సీజ్



సీజ్ చేసిన ప్రైవేట్ బస్సు

అనంతపురం సెంట్రల్/గుత్తి: ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా నిబంధనలకు విరుద్ధంగా వాహన రాకపోకలు సాగిస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన నాలుగు బస్సులను సీజ్ చేసినట్లు ఉపరవాణా కమిషనర్ సుందర్‌వద్దీ తెలిపారు. శుక్రవారం రాత్రి జాతీయరహదారుల్లో వాహన తనిఖీలు నిర్వహించినట్లు వివరించారు. ఒక ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు, రెండు ఎల్లో ట్రావెల్స్ బస్సులు, ఒక కావేరి ట్రావెల్స్ బస్సును సీజ్ చేసినట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఎలాంటి పన్నులూ చెల్లించకుండా బెంగుళూరు టూ హైదరాబాద్, హైదరాబాద్ టూ బెంగుళూరుకు తిరుగుతున్నట్లు తెలిపారు. అర్ధరాత్రి వాటిని సీజ్ చేసి పెనుకొండ, గుత్తి ఆర్టీసీ డిపోల్లో ఉంచామన్నారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు వివరించారు.

యువకుడి ఆత్మహత్య



వేణుగోపాల్(ఫైల్)

కళ్యాణదుర్గం: ఆస్తి పంపకాల్లో తనకు న్యాయం జరగలేదని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కళ్యాణదుర్గంలోని బ్రహ్మంగారిగుడి చింతతోపులో శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటన వివరాలు ఎస్ఐ శంకర్‌రెడ్డి తెలిపిన మేరకు ఇలా ఉన్నాయి. శెట్టూరు మండలం మాకోడికి గ్రామానికి చెందిన యల్లప్పకు ముగ్గురు కుమారులు. వీరిలో చిన్న కుమారుడు వేణుగోపాల్ (24) క్రేన్ యంత్రాన్ని ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. మూడు నెలల క్రితం బ్రహ్మసముద్రం మండలం పాలవెంకటాపురానికి చెందిన జ్యోతితో వివాహం జరిగింది. మారెంపల్లిలో భార్యాభర్తలు నివాసం ఉంటున్నారు. ఆస్తి పంపకాలలో తనకు న్యాయం జరగలేదని వేణుగోపాల్ భార్యతో చెప్పుకుని బాధపడేవాడు. ఈ క్రమంలోనే శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయాడు. రాత్రి 8 గంటలైనా ఇంటికి రాకపోవడంలో భార్య జ్యోతి మాకోడికిలోని కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. వారు వెంటనే ఆచూకీ కోసం అన్వేషించారు. బ్రహ్మంగారి గుడి చింతతోపులో చెట్టుకు వేణుగోపాల్ ఉరివేసుకున్నట్లు శనివారం ఉదయం స్థానికుల నుంచి సమాచారం అందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

బసినేపల్లి తండాలో పేలిన సెల్‌ఫోన్



పేలిన బ్యాటరీ పక్కన భాగం

గుత్తిరూరల్: బసినేపల్లి తండాలో జీఆర్పీ కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్‌కు చెందిన సెల్‌ఫోన్ శనివారం పేలింది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వెంకటేష్ నాయక్ ఏడాది కిందట ఆన్‌లైన్ ద్వారా మొబైల్ కొనుగోలు చేసి తన భార్యకు ఇచ్చాడు. రోజు మాదిరిగా వినియోగిస్తున్న ఆమె సెల్‌ఫోన్ శనివారం చార్జింగ్ అయిపోవడంతో పక్కన పెట్టి.. ఇంట్లో పని చేసుకుంటోంది. ఇంతలో పెద్ద శబ్దం వచ్చింది. ఫోన్ పేలి పొగలు వస్తున్నాయి. అంత వరకూ పిల్లలు ఫోన్‌లో గేమ్స్ ఆడుకున్నారని, ఆ సమయంలో చేతిలో పేలి ఉంటే పెద్ద ప్రమాదం జరిగేదని వారు కానిస్టేబుల్ దంపతులు వాపోయారు. చార్జింగ్ అయిపోయిన ఫోన్ దానంతట అదే ఆన్ అయి పేలి ఉంటుందని కానిస్టేబుల్ అనుమానం వ్యక్తం చేశాడు.

నిఘా పటిష్టం

శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం..

- ఫ్యాక్షన్, గ్రూపు తగాదాల అడ్డుకట్టపై దృష్టి
- చిన్న సమస్యనైనా తీవ్రంగా పరిగణించాలి
- జిల్లాలో ఎక్కడా బెల్టుషాపులు ఉండరాదు
- ఇసుక జిల్లా సరిహద్దు దాటి పోరాదు
- నేర సమీక్షలో ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశం





పాల్గొన్న పోలీసు అధికారులు (ఇన్‌సెట్) సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్

అనంతపురం సెంట్రల్: శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిఘాను పటిష్టం చేయాలని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో సవాళ్లతో కూడుకుని పని చేయాల్సి ఉన్నందున ఫ్యాక్షన్, గ్రూపు తగాదాలపై దృష్టి సారించాలని, చిన్న సమస్య తలెత్తినా తీవ్రంగా పరిగణించి మొగ్గలోనే తుంచేయాలని సూచించారు. శనివారం నగరంలోని పోలీస్ కాన్ఫరెన్స్‌హాల్లో నేర సమీక్ష నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ గతంలో జరిగిన హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర ఘటనలపై ఆరా తీశారు. సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంతంగా ఉండేందుకు పక్కా ప్రణాళిక రూపొందించాలన్నారు. జిలాల్లో అతి సున్నితమైన (హైపర్ సెన్సిటివ్), సున్నితమైన (సెన్సిటివ్) గ్రామాల్లో పోలీసుపరంగా చట్టాన్ని అనుసరిస్తూ కఠినంగా వ్యవహరించాలన్నారు. గ్రామాల్లో ఏం జరుగుతోందనే సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి చిన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఫ్యాక్షనిస్టులు, రౌడీల కదలికలపై నిత్యం నిఘా ఉంచాల్సిందేనని సూచించారు. పక్కాగా బైండోవర్లు చేయాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో సంబంధిత సీఐలు, డీఎస్పీలు ఆయా గ్రామాలను సందర్శించి పరిస్థితులను బేరీజు వేసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ఫ్యాక్షన్, దాని పర్యవసానాల గురించి విద్యార్థుల్లో అవగాహన కల్పించాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ చేపట్టి ప్రజల్లో స్ఫూర్తి నింపాలన్నారు. జిల్లాలో ఎక్కడా బెల్టుషాపులు కొనసాగరాదని, ఇసుక జిల్లా దాటకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలపై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించాలని సూచించారు. త్వరలో జరిగే గణేష్ వేడుకలు ప్రశాంతంగా ముగిసేలా కృషి చేయాలన్నారు. హిందూపురం, కదిరి పట్టణాల్లో అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు స్నేహపూర్వకంగా మెలిగేలా శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్‌స్పాట్ ప్రాంతాలపై దృష్టి సారించాలన్నారు. స్పెషల్ డ్రైవ్ పక్కాగా చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా తిరిగే వాహన చోదకులపై చర్యలు తీసుకోవాలన్నారు. హైవే పెట్రోలింగ్ పోలీసులు నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, టెక్నాలజీని వినియోగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీలు మల్లికార్జున, మల్లికార్జునవర్మ, శివరామిరెడ్డి, వెంకటరమణ, కరీముల్లాషరీఫ్, చిదానందరెడ్డి, శ్రీధర్‌రావు, వెంకటరమణ, ఖాసీం సాబ్, నర్సింగప్ప, మహబూబ్‌బాషా, నాగసుబ్బన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

28 మంది పోలీసు సిబ్బందికి నగదు పురస్కారం

విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 28 మంది పోలీసు సిబ్బందికి ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ నగదు రివార్డులను అందజేశారు. శనివారం పోలీసు కాన్ఫరెన్స్‌హాల్లో నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలు అందజేత కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం త్రీటౌన్ కానిస్టేబుల్ ప్రవీణ్‌కుమార్, స్పెషల్‌పార్టీ కానిస్టేబుల్స్ మురళి, పవన్‌కుమార్, హుస్సేన్‌అహ్మద్, నవీన్‌కుమార్‌లు పురస్కారాలు అందుకున్నారు. నార్పల ఏఎస్ఐ ప్రవీణ్‌కుమార్, వన్‌టౌన్ కానిస్టేబల్స్ సుధాకర్, రామాంజనేయులు, డయల్–100 విభాగం కానిస్టేబుల్స్ సత్యనారాయణ, రాంప్రసాద్, కొత్తచెరువు ఏఎస్ఐ వెంకటనారాయణ, కానిస్టేబుల్ నగేష్, బెళుగుప్ప కానిస్టేబుల్ అనిల్‌ఖుమార్, హోంగార్డు కరుణాకర్, ధర్మవరం కానిస్టేబుల్స్ షాకీర్, ప్రసాద్, ఏఆర్ కానిస్టేబుల్స్ విజయశంకర్, సోమశేఖర్, కనగానపల్లి కానిస్టేబుల్స్ మహ్మద్‌జిలాన్, కృష్ణమూర్తి, హోంగార్డు రాజు, రాప్తాడు ఏఎస్ఐ చంద్రశేఖర్, ఇటుకలపల్లి కానిస్టేబుల్ సురంజనకుమార్, ఆర్టీఏ హోంగార్డు శ్రీనివాసులు తదితరులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

బ్యాంకు చోరీకి విఫలయత్నం!

- పోలీసుల రాకతో కంగుతిన్న దుండగులు
- కారును వదిలేసి పరార్
- సెల్‌ఫోన్లు, మారణాయుధాలు లభ్యం
- కారు రాప్తాడు మండలానికి చెందిన ఓ మండలస్థాయి అధికారిది

ఓడీ చెరువు: జోరుగా కురుస్తున్న వర్షంలోనే బ్యాంకు చోరీకి వచ్చిన వ్యక్తులు ఊహించని విధంగా పోలీసులు తారసపడటంతో కారును వదిలేసి పరారయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు... మండల కేంద్రం ఓడీచెరువులో శుక్రవారం రాత్రి వర్షం కురుస్తోంది. స్టేట్ బ్యాంక్ ముందు ఓ కారు (కేఏ–04జెడ్–5155) ఆగింది. అందులోని వ్యక్తులు బ్యాంకులో కన్నం వేసేందుకు సిద్ధమయ్యారు. ఇంతలో నైట్‌బీట్ పోలీసులు అటుగా వస్తుండటం గమనించిన దుండగులు వెంటనే కారులోకి ఎక్కి వేగంగా ముందుకు దూసుకెళ్లారు. అయితే ఆ వైపు పోలీసుస్టేషన్ ఉందన్న విషయం వారికి తెలియదు. పోలీసులు డివైడర్‌ను అడ్డుపెట్టగా.. దాన్ని కారు ఢీకొని అడ్డం తిరిగి ఆగింది. ఒక్క ఉదుటున కారులోంచి బయటకు దిగి దుండగులు పరుగులు తీశారు. కారును ఎస్ఐ సత్యనారాయణ సోదా చేయగా రెండు సెల్‌ఫోన్లు, మారణాయుధాలు దొరికాయి. కారు రాప్తాడు మండలానికి చెందిన ఓ మండలస్థాయి అధికారిదిగా గుర్తించారు. దొరికిన సెల్‌ఫోన్‌లో కాల్స్, ఫేస్‌బుక్ సమాచారం ఆధారంగా దుండగులను పట్టుకునేందుకు పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. సెల్‌ఫోన్లలో ఒకటి గుంటూరు జిల్లా కోటప్పకొండకు చెందిన రమేష్‌జువారికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. రెండు నెలల క్రితం రమేష్ జువారి ఇంటిలో సెల్‌ఫోన్‌తో పాటు మూడు తులాల బంగారు చోరీ అయినట్లు తెలిసింది. కాల్ లిస్ట్ ఆధారంగా కదిరి ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పట్టుకుని పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

ఉపాధ్యాయుడి కుమారుడు అదృశ్యం




అదృశ్యమైన యువరాజు

అమరాపురం: అమరాపురానికి చెందిన ఉపాధ్యాయుడు వీరశేఖరాచారి కుమారుడు యువరాజు అదృశ్యమయ్యాడు. డీఎస్సీ కోచింగ్ కోసం గత నెల 26న అమరాపురం నుంచి అనంతపురానికి వెళ్లిన యువరాజు ఆ మరుసటి రోజు నుంచి కళాశాలలో కానీ, హాస్టల్‌లో కానీ లేడు. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గాలించినా ప్రయోజనం లేకపోవడంతో తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిపిన వారు 94908 56427, 97017 66464, 89193 98134 నంబర్లకు సమాచారం అందించాలని తల్లిదండ్రులు కోరారు.

భవిష్యం

మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ఆకస్మిక ధనలాభం. ప్రముఖులతో పరిచయాలు. సన్మానయోగం. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

వృషభం: పనుల్లో అవాంతరాలు. రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.



మిథునం: దూరపు బంధువుల కలయిక. విందువినోదాలు. కార్యజయం. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

కర్కాటకం: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వస్తు లాభాలు. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

సింహం: ఆదాయానికి మించిన ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవచింతన. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కన్య: ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్యభంగం. శ్రమాధిక్యం. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలలో ఒడిదుడుకులు. ఉద్యోగమార్పులు.

తుల: వ్యవహారాలలో విజయం. ఆప్తుల కలయిక. విందువినోదాలు. ఆర్థిక వ్యవహారాలలో పురోగతి. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహపరుస్తాయి.

వృశ్చికం: ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. విలువైన సమాచారం. శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: రుణాలు చేస్తారు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. బంధువులతో తగాదాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

మకరం: ఆకస్మిక ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. ఖర్చులు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: కొత్త విషయాలు తెలుస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. విందువినోదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.

మీనం: మిత్రులతో విభేదాలు. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలలో చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

తరిమెల నాగిరెడ్డి ఆశయాలు కొనసాగిద్దాం

• సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు



మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

అనంతపురం రూరల్: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పోరాటాలు సాగించిన కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని సీపీఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. శనివారం తరిమెల నాగిరెడ్డి 41వ వర్ధంతి సందర్భంగా స్మారకోపన్యాస సభలో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీవీ రాఘవులు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో సైతం ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు తరిమెల నాగిరెడ్డి చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. 'తాకట్టులో భారతదేశం' అనే పుస్తకాన్ని రచించి యావత్ దేశం మొత్తం ఆలోచింపజేసేలా విప్లవం తీసుకొచ్చాడన్నారు. ఆ పుస్తకం ఆవిష్కరణ సమయంలో సీపీఎం పార్టీలో సభ్యత్వం తీసుకున్నారని గుర్తు చేశారు. భూస్వామ్య, పెట్టుబడిదారి వ్యవస్థలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ గోవింద్‌రాజులు, సీపీఎం రాయలసీమ అభివృద్ధి కమిటీ సభ్యుడు ఓబులు, ప్రముఖ కవి రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, కదలిక ఇమామ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

తిరుమల సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలికి ఉంది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీ లేవు

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి



జెండా ఆవిష్కరిస్తున్న నారాయణస్వామి

అనంతపురం ఎడ్యుకేషన్: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) మాజీ నాయకులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో జరుపుకున్నారు. నారాయణస్వామి జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజగురు, సుఖ్‌దేవ్ తదితర విద్యార్థి నాయకులు ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలోనే ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో బబ్రుద్దీన్, మహ్మద్ అలీజిన్నా, ప్రేమ్‌నారాయణ భార్గవ్ నాయకత్వంలో ఏఐఎస్ఎఫ్ ఏర్పాటైందన్నారు. ఏఐఎస్ఎఫ్ మొదటి మహాసభలో పాల్గొన్న అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బ్రిటీష్ సామ్రాజ్యవాదులను దేశం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల సాధనకు, సమ సమాజస్థాపనకు, లౌకిక ప్రజాస్వామ్యం, సోషలిస్టు సమాజం కోసం ఏఐఎస్ఎఫ్ పోరాడిందన్నారు. యూనివర్శిటీల్లో కుల రాజకీయాల పేరుతో విద్యార్థులపై అక్రమంగా దేశద్రోహం కేసులు పెడుతున్నారని వాపోయారు. స్వేచ్ఛ కావాలని ప్రశ్నించిన ఢిల్లీ జేఎన్‌యూ నేత కన్హయ్‌కుమార్‌పై బీజేపీ ప్రభుత్వం తప్పుడు కేసులతో భయపెడుతోందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నరేష్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మధు, జాన్సన్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శి మనోహర్, నగర కార్యదర్శి కుళ్లాయిస్వామి, నాయకులు నరసింహ, మోహన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హోమియో వైద్యంపై అవగాహన సదస్సు

అనంతపురం కల్చరల్: జగద్గురు పీఠం అనంతపురం కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం హోమియోపతి వైద్య అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ ప్రకాష్‌రావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటలకు స్థానిక నాల్గో రోడ్డులోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగరపాలక ఉన్నత పాఠశాలలో కార్యక్రమం ఉంటుందని చెప్పారు.

ఉచిత ఆపరేషన్లకు 40 మంది ఎంపిక

అనంతపురంమెడికల్(అనంతపురం): అనంతపురం రోటరీ క్లబ్‌లో శనివారం డాక్టర్ అక్బర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి 40 మందికి కంటిలో లెన్స్ పెట్టే శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించినట్లు డాక్టర్ అక్బర్ సాహెబ్ తెలిపారు. వీరికి ఈ నెల 16న శస్త్రచికిత్సలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రదీప్‌కుమార్, మాజీ అధ్యక్షుడు రామిరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయ సమాచారం



గుంతకల్లు రూరల్: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామివారికి ఆదివారం నిర్వహించే పూజల వివరాలు.

- వేకువజామున 4.15 గంటలకు స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం.
- 5.30 గంటలకు అలంకరణ నిజరూప దర్శనం.
- ఉదయం 6.30 గంటలకుప్రత్యేక పుష్పాలంకరణ, నిత్య పూజలతో భక్తులకు దర్శనం.
- ఉదయం 11.30 గంటలకు మహా నివేదన.
- మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి. అనంతరం ఆలయం మూసివేత.
- మధ్యాహ్నం 2 గంటల నుంచి పూజలు
- రాత్రి 8.30 గంటలకు మహామంగళ హారతితో ఆలయం మూసివేత.

బీజేవైఎం ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

అనంతపురంసెంట్రల్(అనంతపురం):ఖేలో భారత్ కార్యక్రమంలో భాగంగా బీజేపీఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు హరీష్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్థానిక అశోక్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో ఈ నెల 19, 20 తేదీల్లో కబ డ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని, ఇందుకు 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మరిన్ని వివరా లకు 988 530 6643 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వాతావరణం

సబ్ హిమాలయన్ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బిహార్ సరిహద్దు ప్రాంతాలు, తూర్పు ఉత్తరప్రదేశ్ పర్వత ప్రాంతాలు, అస్సాం, మేఘాలయాలల్లో తీవ్రస్థాయిలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. జార్ఖండ్, మిగిలిన ఈశాన్య రాష్ట్రాలు, ఒడిశా, తమిళనాడు, చత్తీస్‌గఢ్, కొంకణ్ గోవాలల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి.

అనంతపురం వాతావరణం

గరిష్టం కనిష్టం

32.1°/23.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	34.9	27.7
కోల్‌కతా	30.0	27.4
బెంగళూరు	27.6	20.5
ముంబై	31.7	25.1
చెన్నై	35.4	23.9

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	36.3/26.5	వరంగల్	32.1/25.5
చిత్తూరు	35.2/25.0	అనంతపురం	32.1/23.6
తిరుపతి	35.2/25.0	మహబూబ్‌నగర్	32.1/23.5
గుంటూరు	34.4/26.2	మెదక్	32.0/21.6
ఆదిలాబాద్	33.8/21.5	హైదరాబాద్	31.2/22.1
నల్లగొండ	33.5/25.6	రంగారెడ్డి	31.2/22.1
ఒంగోలు	33.3/26.1	కరీంనగర్	30.6/23.4
విశాఖపట్నం	33.2/26.6	కర్నూలు	30.4/24.5
శ్రీకాకుళం	33.0/26.8	నిజామాబాద్	30.4/24.5
విజయనగరం	33.0/26.8	ఏలూరు	30.0/27.6
విజయవాడ	32.4/25.9	రాజమండ్రి	30.0/27.6
కడప	32.3/25.5	తాడేపల్లిగూడెం	30.0/27.6
ఖమ్మం	32.2/22.0	కాకినాడ	29.3/27.0

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00	సరదాగా కాసేపు
ఉ.09.30	జ్యాక్ బాక్స్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	భవిత
ఉ.11.30	సదరన్ స్పైస్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కొత్త ప్రపంచం
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
రా.07.30	స్టార్ స్టార్ సూపర్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పాపే నా ప్రాణం
ఉ.09.30 ప్రియుడు
మ.12.00 ఏప్రిల్ 1 విడుదల
మ.03.00 పెళ్లికాని ప్రసాద్
సా.06.00 ఒసేయ్ రాములమ్మ



మూవీస్ నౌ
ఉ.07.45 అండర్‌డాగ్
ఉ.09.25 ఆక్టోపస్సీ
సా.04.50 ద డార్కెస్ట్ అవర్
సా.06.35 మాన్‌స్టర్ హంట్
రా.09.00 స్పెక్ట్రే



హెచ్‌బీవో
ఉ.07.44 స్పై కిడ్స్ 3డి
ఉ.10.51 ఐరన్ మ్యాన్
మ.01.00 ద అకౌంటెంట్
సా.05.05 ద హ్యాంగోవర్-3
రా.11.22 ఆర్గో



స్టార్ మూవీస్
ఉ.08.36 ఫెంటాస్టిక్ ఫోర్
మ.12.37 అవతార్
మ.03.56 ఇండిపెండెన్స్ డే
రా.09.00 జూటాపియా
రా.11.11 ద హిల్స్ హ్యావ్ ఐస్ 2



మా మూవీస్
ఉ.07.00 విజయం
మ.12.00 రౌడీ అల్లుడు
మ.03.00 నువ్వా నేనా
సా.05.00 పిజ్జా
రా.10.30 మిస్టర్ పెళ్లికొడుకు



జీ సినిమా
ఉ.04.45 షాదీ సే పెహ్లే
ఉ.08.35 బోల్ రాధా బోల్
ఉ.11.59 బాఘీ
సా.05.57 చెన్నై ఎక్స్‌ప్రెస్
రా.09.00 బెంగాల్ టైగర్



పాఠశాలల్లో గోకులాష్టామి

• అలరించిన చిన్నారుల రాధకృష్ణుల వేషధారణ

అనంతపురం ఎడ్యుకేషన్: నగరంలోని పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాలల్లో శనివారం వేడుకలు జరుపుకొన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా చిన్నారులు రాధాకృష్ణుని వేషధారణలో ఆకట్టుకున్నారు. హౌసింగ్ బోర్డులోని శ్రీచైతన్య పాఠశాలలో జరిగిన వేడుకలకు ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సమీరాఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాంనగర్ లోని నారాయణ పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఎగ్జిక్యూటీవ్ డీన్ కిషోర్‌కుమార్ రెడ్డి, డివిజనల్ డీన్ నీలిమ, హెచ్‌ఎం ప్రేమసాగర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రెవెన్యూ కాలనీలో కృష్ణవేణి స్కూల్‌లో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ శ్రీధర్, ప్రిన్సిపల్ సరస్వతి, రాధిక తదితరులు పాల్గొన్నారు. సాయినగర్ కేశవరెడ్డి స్కూల్‌లో జరిగిన వేడుకల్లో చిన్నారులతో పాటు ఏజీఎం శ్రీకాంత్, ప్రిన్సిపల్ సులోచన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సాయినగర్‌లోని రామన్ స్కూల్‌లో శనివారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు సందడి చేశారు.



రామన్ స్కూల్‌లో చిన్ని కృష్ణుల సందడి



రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు



కృష్ణ గోపికల వేషధారణలో నారాయణ చిన్నారులు



కేశవరెడ్డి స్కూల్ వేడుకలో సందడి



చిన్నారితో ఉట్టి కొట్టిస్తున్న శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం సుబ్బారెడ్డి

‘శ్రీ మేధావి’ ఫ్రెషర్స్ డే



శాస్త్రీయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అనంతపురం ఎడ్యుకేషన్: నగరంలోని శ్రీ మేధావి జూనియర్ కళాశాల ‘ఫ్రెషర్స్‌డే’ వేడుకలు శనివారం లలితాకళా పరిషత్‌లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మేయర్ స్వరూప మాట్లాడుతూ పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలని కోరారు. జనప్రియ కవి ఏలూరి ఎంగన్న మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టి. శ్రీధర్, ప్రిన్సిపల్ డీఏ సిద్ధిక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన దీక్ష

అనంతపురం రూరల్: గురుకుల పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని ఎస్సీ, ఎస్సీ విద్యార్థి ఐక్యవేదిక నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలకు ఎమ్మార్పీఎస్ నాయకులు బీసీఆర్.దాస్, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర నాయకులు మల్లికార్జునలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థి ఐక్యవేదిక నాయకులు మధు, నాగేంద్ర, రాజశేఖర్, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య తేవద్దు

అనంతపురం న్యూసిటీ(అనంతపురం): రోడ్లపై వ్యాపారం చేస్తూ ట్రాఫిక్ సమస్యను తీసుకురావద్దని ఏసీపీ ఇస్సాక్ అహ్మద్, టీపీఓ మునిచంద్ర శేఖర్ వ్యాపారులకు సూచించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా శనివారం ఏసీపీ, టీపీఓ ట్రాఫిక్ ఎస్‌ఐలు కొండయ్య, లక్ష్మీనారాయణలతో కలసి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మార్కెట్‌లో షాపులను అద్దెకు తీసుకుని బయట ఏవిధంగా తోపుడు బండ్లు పెడుతున్నారంటూ వ్యాపారులను హెచ్చరించారు. అలాగే రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న టీ స్టాల్, కూల్‌డ్రింగ్ దుకాణాల నిర్వాహకులను మందలించారు. అంతకుముందు ఏసీపీ, టీపీఓ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో టీపీఎస్ సాయిప్రసాద్, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్, చైన్‌మన్‌లు నారాయణ, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును ఆక్రమించిన దుకాణాదారులను మందలిస్తున్న అధికారులు

రంగనాథన్ సేవలు చిరస్మరణీయం



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్లు

అనంతపురం కల్చరల్: గ్రంథాలయ పితామహుడిగా పేరుగాంచిన ఎస్.ఆర్ రంగనాథన్ సేవలు చిరస్మరణీయమని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌసుమొద్దీన్ అన్నారు. లైబ్రేరియన్ల దినోత్సవం పురస్కరించుకుని శనివారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రంగనాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. గ్రంథాలయ కార్యదర్శి లలిత, డిప్యూటీ లైబ్రేరియన్ ఆదిలక్ష్మీ, మహిళా లైబ్రేరియన్లు సౌభాగ్యవతి, సుజాత, విజయభాస్కర్, కమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

అనంతపురం రూరల్: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కామారుపల్లి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మొత్తం నాలుగు వందల మొక్కలను నాటారు. టీడీపీ మండల కన్వీనర్ జయకృష్ణ, రవీంద్ర పాల్గొన్నారు.

అయితే ఓకే...!

ముందే చెప్పిన సాక్షి..
- నాడు తప్పించారు.. నేడు తీసుకున్నారు
- చర్చనీయాంశంగా ఎస్ఎస్ఏ ఉద్యోగుల సరెండర్ ఎత్తివేత
- వేటుకు గురైనవారిలో తాజాగా ఇద్దరు డీఈలు పునర్నియామకం



ఎస్ఎస్ఏ కార్యాలయం

అనంతపురం ఎడ్యుకేషన్:

అధికారంలో మనవారుంటే చాలు.. తప్పు ఒప్పవుతుంది. తప్పుచేశారని విధుల నుంచి తప్పించిన వారే.. తిరిగి అన్నీ కరెక్ట్ అంటూ వారిని తిరిగి విధుల్లోకి తీసుకుంటారు. నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహించారంటూ ఎస్ఎస్ఏలో వేటు వేసిన ఉద్యోగుల్ని తిరిగి పునర్నియమించడమే ఇందుకు ఉదాహరణ. స్వయంగా స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్పీడీ) శ్రీనివాస్ చేసిన ఆకస్మిక తనిఖీలో ఉద్యోగుల నిర్లక్ష్యం వెలుగు చూడటంతో వారిపై చర్యలు తీసుకున్నారు. అయితే వీరిలో ఒకరిని ఇటీవలే పునర్నియమించగా తాజాగా మరో ఇద్దరిని పునర్నియమిస్తూ ఎస్పీడీ ఉత్తర్వులు జారీ చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. వేటుకు గురైన వారిలో ముగ్గురు ఉద్యోగులు రాష్ట్ర అధికారులపై తీవ్రస్థాయిలో రాజకీయ ఒత్తిళ్లు చేయిస్తున్నారని వీరిపై త్వరలోనే చర్యలు ఎత్తివేస్తారంటూ గతంలో 'సాక్షి'లో కథనం వెలువడింది. ఇప్పుడు అదే జరిగింది. తప్పు చేశారని నాడు తప్పించిన అధికారులే..ఈరోజు వారు 'అంతా కరెక్ట్' అని ధ్రువీకరించడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే..

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారని గుర్తించి జూలై 20న అప్పటి పీఓ దశరథరామయ్యతో పాటు సెక్టోరియల్ ఆఫీసర్లు జీసీడీఓ వాణీదేవి, పాండురంగ, అసిస్టెంట్ సెక్టోరియల్ ఆఫీసర్లు రామగిరి కిష్టప్ప, శ్రీదేవిపై సస్పెన్షన్ వేటుకు సిఫార్సు చేస్తూ సరెండర్ చేశారు. అలాగే డీఈలు రంగస్వామి, మురళీని సరెండర్ చేశారు. కంప్యూటర్ ఆపరేటర్లు పి.రఘునాథ్, రాఘవేంద్రను విధుల నుంచి తప్పించారు. వీరిలో అసిస్టెంట్ సీఎంఓ కిష్టప్పపై గత నెలలో సరెండర్ ఎత్తివేసి తిరిగి అక్కడే కొనసాగిస్తూ ఎస్పీడీ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆయనకు ఓ మంత్రి.. వీరికి మరో మంత్రి దన్ను

అసిస్టెంట్ సీఎంఓగా పని చేస్తున్న రామగిరి కిష్టప్ప ఓ మంత్రికి బంధువు. ఆయనపై చర్యలు తీసుకోవడాన్ని సీరియస్‌గా తీసుకున్న మంత్రి పట్టుబట్టి మరీ ఆయనపై చర్యలు ఎత్తివేసి తిరిగి నియమించేలా చేశారనే ప్రచారం జరుగుతోంది. అలాగే డీఈలు రంగస్వామి, మురళీధర్‌కు మరో మంత్రి దన్నుగా నిలిచారు. ఈ మంత్రి ఏకంగా ఓ అధికారిపై ఏకవచనంతో మాట్లాడి ఒత్తిడి తెచ్చారని ఎస్ఎస్ఏలో చర్చ జరుగుతోంది. మంత్రి తీరుతో ఆ అధికారి మనస్థాపం చెందారని కార్యాలయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ క్రమంలో చివరికి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాస్‌తో ఒత్తిడి చేయించడంతో అధికారులు వెనక్కు తగ్గినట్లు సమాచారం. తక్కిన ఉద్యోగులు ఏం పాపం చేశారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఆర్ఎంఎస్ఏ నిధుల ఖర్చు వివరాలు తెలపాలి

అనంతపురం ఎడ్యుకేషన్:

రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) నిధుల ఖర్చు వివరాలను డీఈఓ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని హెచ్ఎంలను జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీనారాయణ ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 2014–15, 2015–16, 2016–17కు సంబంధించి ఆయా స్కూళ్లకు నిధులు జమ చేసిన వివరాలను డీఈఓ బ్లాగులో ఉంచామన్నారు. వాటి ఆధారంగా ఖర్చు చేసిన వివరాలను వెంటనే మెయిల్‌లో పంపాలన్నారు. వివరాలు పంపని స్కూళ్లకు 2017–18కి సంబంధించి నిధులు మంజూరు కావన్నారు. అలాంటి స్కూళ్ల హెచ్ఎంలపై శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.

పత్రికలు చూసి తెలుసుకోవాలా?

- ఫైలు కనిపించకపోవడంపై ఎస్ఎస్ఏ పీఓ ఫైర్

సాక్షి ఎఫెక్ట్..


సుబ్రమణ్యం

అనంతపురం ఎడ్యుకేషన్: కార్యాలయంలో ఏం జరుగుతోందో నాకు తెలీకూడదా..పేపర్లు చూసి తెలుసుకోవాలా? ఎంత అధ్వానం. ఇంత బాధ్యాతారహితంగా నడుచుకుంటే ఎలా అని సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి సుబ్రమణ్యం సిబ్బందిపై మండిపడ్డారు. ఎస్ఎస్ఏ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా 2016–17కి సంబంధించి యూడైస్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసిన కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లకు నేటికీ రెమ్యూనరేషన్ అందని వైనంపై 'సాక్షి'లో ఈనెల 7న 'నిండా నిర్లక్ష్యం' శీర్షికతో వెలువడిన కథనానికి పీఓ తీవ్రంగా స్పందించారు. ఈ క్రమంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఫైర్ అయ్యారు. ఏడాది కిందట చేసిన యూడైస్‌కు సంబంధించి రెమ్యూనరేషన్ ఫైలు పెట్టకుండా ఇన్ని రోజులు ఎందుకు డిలే చేశారని మండిపడ్డారు. పీఓ తీవ్రంగా మందలించడంతో క్షణాల్లో ఫైల్‌ను ఆయన ముందుంచారు. ఇన్నిరోజులు కనిపించని ఫైలు..పేపర్లో వచ్చిన తర్వాత ఎలా కనిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు సిబ్బంది కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేసినా పీఓ అసహనం వ్యక్తం చేశారు. ఫైలుపై ఏవైనా రిమార్కులు రాసిఉంటే వాటిని సరిచేసి ఫైలు నడపాలి తప్ప పక్కన పెట్టేస్తే ఎలా అని ప్రశ్నించారు. వెంటనే తనకు ఫైలు పెట్టాలని ఆదేశించారు. పరిశీలించి వీలైనంత త్వరగా కలెక్టర్‌తో అప్రూవల్ చేయించి రెమ్యూనరేషన్ చెల్లించేందుకు చర్యలు తీసుకుంటానని పీఓ 'సాక్షి'కి తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- ఎస్టీఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న వెంకటేశ్వరరావు

అనంతపురం ఎడ్యుకేషన్: విద్యారంగంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) జాతీయ ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఎస్టీఎఫ్ఐ 18వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయం ఎదుట ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగాన్ని కేంద్ర ప్రభుత్వం కేంద్రీకరించేలా రాష్ట్రాల అధికారులను హరిస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఏకపక్షంగా డిటెన్షన్ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించిందన్నారు. డిటెన్షన్ విధానం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మత సంస్థల చేతికి మధ్యాహ్న భోజనం పథకాన్ని అప్పగించాలని చూస్తున్నారని ఇందుకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సీకే నాగేంద్రబాబు, కోశాధికారి జయచంద్రారెడ్డి, కోటీశ్వరప్ప, ఈశ్వరయ్య, కొండప్ప, అనిల్, ఖాన్, సాయినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్య/ ఉద్యోగ సమాచారం

పీవీకేకేలో ఘనంగా యువజన దినోత్సవం



2కే రన్‌ను ప్రారంభిస్తున్న మేయర్

అనంతపురం రూరల్: పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను బహుమతులు ప్రదానం చేశారు. యువజనోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులు రక్తదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ నేటి యువత వ్యసనాల బారిన పడి సమయాన్ని వృథా చేస్తున్నారన్నారు. అలాకుండా దేశ నిర్మాణానికి తమ వంతు తోడ్పాటును అందించాలన్నారు. యువజన సంక్షేమాధికారి వెంకటేశం మాట్లాడుతూ సమస్యలు వచ్చినప్పుడు యువత ధైర్యంగా ఎదుర్కొవాలే తప్ప కుంగిపోయి ఆత్మహత్యలకు పాల్పడడం తప్పన్నారు. అంతకు మునుపు రుద్రంపేట సర్కిల్ నుంచి 2కే రన్‌ను నగర మేయర్ స్వరూపా ప్రారంభించారు. విద్యార్థులు పెద్ద ఎత్తున రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ సంతోష్‌కుమార్‌రెడ్డి, విశ్రాంత అదనపు ఎస్పీలు రజాక్, సత్యనారాయణ, శ్రీకాంత్‌రెడ్డి, ధనుంజయతో పాటు పలువురు పాల్గొన్నారు.

ముగిసిన యోగా పోటీలు


విజేతలతో డీఈఓ, కళ్యాణదుర్గం ఆర్డీఓ

అనంతపురం న్యూసిటీ: రెండ్రోజులుగా అనంత క్రీడా గ్రామంలో జరుగుతున్న యోగా పోటీలు శనివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి డీఈఓ పగడాల లక్ష్మినారాయణ, కళ్యాణదుర్గం ఆర్డీఓ రామారావు హాజరై విజేతలకు బహుమతులనందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఇతర దేశాలు సైతం మన యోగాను అనుసరిస్తున్నారన్నారు. ఆర్డీఓ రామారావు మాట్లాడుతూ యోగా ద్వారా మనిషి మేథాశక్తి పెంపొందడంతో పాటు నాయకత్వ లక్షణాలు అలవడుతాయన్నారు. కార్యక్రమంలో యోగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, కార్యదర్శి శ్రీనివాస్, జూడో సంఘం కార్యదర్శి కేఎన్ బాబు, బీఎస్ఎన్ఎల్ ఎస్‌డీఈ రాజశేఖర్, యోగా క్రీడాకారులు కృష్ణవేణి, రాజశేఖర్, ఆయుష్ విభాగం జిల్లా కో ఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

విజేతలు వీరే.. : అండర్ –11 విభాగంలో పూజిత, దోనియా బాయి, శిరీష, కౌశిక, ప్రేమ్‌కుమార్, హనుంతప్ప, శ్యాంసుందర్, జశ్వంత్ విజేతలుగా నిలిచారు.అలాగే అండర్ 14 విభాగంలో..వీనా, భార్గవి, విష్ణుప్రియ, అనీల, ఇందు, శివకుమార్, పవన్ కుమార్, అనీష్‌నాయక్, జశ్వంత్, అండర్ –17 విభాగంలో మంజుల, రమ్య, వినీతమ్మ, పుష్పలత, దిలీప్, సురేంద్ర, కృష్ణవర్ధన్, చందు, అండర్ –21 విభాగంలో పవన్‌కుమార్, రాఘవేంద్ర, అండర్ – 35 విభాగంలో కృష్ణవేణి విజేతగా నిలిచింది.

వికలాంగ బ్యాక్‌లాగ్ టీచర్ పోస్టుల భర్తీ

అనంతపురం ఎడ్యుకేషన్: 2008, 2012 డీఎస్సీల్లో మిగిలిపోయిన వికలాంగ అభ్యర్థుల బ్యాక్‌లాగ్ టీచర్ పోస్టుల భర్తీకి శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. స్థానిక కేఎస్ఆర్ బాలికల పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి పగడాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ జరిగింది. 2014 డీఎస్సీలో అర్హత సాధించిన అభ్యర్థులతో ఈ పోస్టులు భర్తీ చేశారు. మొత్తం 18 పోస్టులు భర్తీకి చర్యలు తీసుకున్నారు. వీటిలో ఎస్జీటీ తెలుగు 11, ఎల్‌పీటీ 4, ఎల్‌పీహెచ్ 2, ఎల్‌పీ ఉర్దూ ఒకపోస్టు ఉన్నాయి.

మార్కెట్ ప్రగతి పతనం

- తిరోగమనంలో రాయదుర్గం, ధర్మవరం, తనకల్లు
- ముందంజలో హిందూపురం, అనంతపురం, గుంతకల్లు
- వార్షిక లక్ష్యం రూ.14.61 కోట్లు, వసూళ్లు రూ.3.14 కోట్లు



అనంతపురం వ్యవసాయ మార్కెట్‌యార్డు

అనంతపురం అగ్రికల్చర్: ఫీజు వసూళ్లలో మార్కెటింగ్ శాఖ ఈ ఏడాది కూడా నిరాశాజనక ఫలితాలతో పయనిస్తోంది. గతేడాది (2016–17) రూ.17.11 కోట్ల లక్ష్య సాధనలో రూ.10.15 కోట్లు మేర వసూలైన విషయం తెలిసిందే. గతేడాది కేవలం 60 శాతం సాధించిన కారణంగా ప్రస్తుత 2017–18 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం రూ.14.61 కోట్లకు కుదించుకున్నారు. అయినా వసూళ్లు మాత్రం పెరిగే పరిస్థితి కనిపించలేదు.

జిల్లా వ్యాప్తంగా ఉన్న 13 మార్కెట్ యార్డులు, వాటి పరిధిలో ఉన్న సబ్‌యార్డులు, 27 వ్యవసాయ చెక్‌పోస్టుల ద్వారా గత నాలుగు నెలల కాలంలో రూ.3.14 కోట్లు సాధించారు. అంటే వార్షిక లక్ష్యంలో కాస్త తక్కువగా 22 శాతం చేరుకున్నారు. హిందూపురం, గుంతకల్లు, అనంతపురం యార్డులో ఆదాయం పరిస్థితి ఆశాజనకంగా ఉండగా తనకల్లు, రాయదుర్గం, ధర్మవరం యార్డుల్లో వసూళ్లు దారుణంగా పడిపోయాయి. తనకల్లు లక్ష్యం రూ.58 లక్షలు కాగా గత నాలుగు నెలల్లో కేవలం రూ.4 లక్షలు వసూలైంది. అంటే 6 శాతం సాధించారు. రాయదుర్గం లక్ష్యం రూ.1.17 కోట్లు కాగా అక్కడ 7 శాతంతో రూ.8.40 లక్షలు మాత్రమే వసూలైంది. ధర్మవరంలో కూడా రూ.60 లక్షలకు గానూ రూ.4.84 లక్షలు వసూలు చేశారు. 31 శాతం వసూళ్లలో హిందూపురం ముందంజలో ఉండగా అనంతపురం 28 శాతం, గుంతకల్లు 26 శాతం, తాడిపత్రి 22 శాతం, మడకశిర 21 శాతం, ఉరవకొండ 20 శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. మిగతా యార్డుల్లో కూడా నిరాశాజనక ఫలితాలు వెల్లడయ్యాయి.

కరువుతో పాటు బాధ్యతారాహిత్యం

వసూళ్లు తగ్గిపోవడానికి కరువు పరిస్థితులను ప్రధాన కారణంగా చూపిస్తున్నా... వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నట్లు చెబుతున్నారు. యార్డులు, చెక్‌పోస్టులలో ఉద్యోగులు, సిబ్బంది కొరత వేధిస్తుండగా... ఉన్నవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంతో వసూళ్లపై ప్రభావం పడుతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అందులోనూ కొందరు ఉద్యోగులు, సిబ్బంది యార్డులు, చెక్‌పోస్టులలో చేతివాటం ప్రదర్శిస్తూ అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇలాంటి కారణాలతోనే గతేడాది, ఈ సారి మార్కెటింగ్‌శాఖ ఆదాయం గణనీయంగా తగ్గుతోందనే ప్రచారం జరుగుతోంది. వాస్తవ పరిస్థితులు ఆ శాఖ ఉన్నతాధికారులకు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నందున చేతివాటం పెద్ద ఎత్తున సాగుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెటింగ్‌శాఖ ఆర్జేడీ సి.సుధాకర్, ఏడీ బి.హిమశైల కంటితుడుపు సమీక్షలతో పెద్దగా లాభం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

2017-18లో యార్డుల లక్ష్యం, ఇప్పటివరకు సాధించిన ప్రగతి

మార్కెట్‌యార్డు	లక్ష్యం రూ.లో	వసూలైంది రూ.లో
అనంతపురం	03.29 కోట్లు	93,16 లక్షలు
హిందూపురం	02.42 ,,	72.14 ,,
తాడిపత్రి	02.16 ,,	47.80 ,,
రాయదుర్గం	01.17 ,,	08.40 ,,
ధర్మవరం	60.00 లక్షలు	04.84 ,,
గుత్తి	58.00 ,,	11.98 ,,
గుంతకల్లు	56.00 ,,	14.67 ,,
కదిరి	74.00 ,,	13.37 ,,
కళ్యాణదుర్గం	90.00 ,,	09.42 ,,
మడకశిర	35.00 ,,	07.36 ,,
పెనుకొండ	43.00 ,,	06.50 ,,
తనకల్లు	58.00 ,,	04.04 ,,
ఉరవకొండ	83.00 ,,	17.29 ,,
మొత్తం 13	14.61 కోట్లు	03.14 కోట్లు

మార్మోగిన ఆంజనేయ నామస్మరణ

గుంతకల్లు రూరల్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం శ్రావణమాసం మూడో శనివారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. వేలాదిగా తరలివచ్చిన భక్తుల ఆంజనేయనామస్మరణల మధ్య ఆలయ పురవీధులు మార్మోగాయి. నెట్టికంటి ఆంజనేయస్వామి గజవాహనంపై కొలువుదీరి ఆలయ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేకువజామునే స్వామివారి మూలవిరాట్‌కు మహాభిషేకం నిర్వహించి, వజ్రకిరీట స్వర్ణ కవచంతో అలంకరించి, బెంగళూరు నుంచి తెప్పించిన ప్రత్యేక పుష్పాలతో స్వామివారిని అందంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి తోమాలసేవ నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. రాత్రి 8 గంటలకు సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామివార్లను గజవాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అనంతరం గజవాహనంపై కొలువుదీరిన సీతారామలక్ష్మణ సహిత ఆంజనేయస్వామి వార్లను వేలాదిమంది భక్తుల ఆంజనేయనామస్మరణల మధ్య ఆలయం చుట్టూ ప్రాకారోత్సవం చేశారు. ఆలయ ఈవో ముత్యాలరావు,అణువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఏఈవో మధు, ఇతర అధికారులు పాలకమండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

'ఉపాధి' రికార్డులు పక్కాగా ఉండాలి

అనంతపురం టౌన్:జిల్లాలో ఉపాధిహామీ పథకానికి సంబంధించి పనుల రికార్డులు పక్కాగా ఉండాలని గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్ శివప్రసాద్ సూచించారు. శనివారం సాయంత్రం డ్వామా పీడీ నాగభూషణంతో కలిసి ఎంపీడీఓలు, ఏపీఓలు, క్షేత్రస్థాయి సిబ్బందితో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి పనుల కల్పనకు సంబంధించి దిశానిర్దేశం చేశారు. మండల కంప్యూటర్ సెంటర్ (ఎంసీసీ)లలో రిజిష్టర్లు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రతి పనికీ నేమ్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో ఏఏ పనులు చేయాలి.. ఎన్ని రోజులు కల్పించాలన్న దానిపై 'డిమాండ్' రైజ్ చేయాలని సూచించారు. అనంతరం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై నియోజకవర్గాల వారీగా పీడీ నాగభూషణం సమీక్ష జరిపారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

సాక్షి ఎఫెక్ట్..

ధర్మవరంటౌన్ : నియోజకవర్గంలో నాటుసారా తయారీ, వ్యాపారంపై ఈనెల 11న వచ్చిన 'సారోదయం' కథనానికి ఎక్సైజ్ అధికారులు స్పందించారు.రాజధాని అమరావతి నుంచి స్టేట్ ఎక్సైజ్ డీఎస్పీ రాఘవేంద్ర ఆధ్వర్యంలో సీఐ నరసానాయుడు, ఇన్‌స్పెక్టర్ సుభానుల్లాల బృందం నియోజకవర్గంలోని నాటుసారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ధర్మవరం మండలంలోని ఓబుళనాయనిపల్లి తండా, నేలకోటతండా,కామిరెడ్డిపల్లిలో సారా ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ ఎక్సైజ్ డీఎస్పీ రాఘవేంద్ర మాట్లాడుతూ నాటుసారా తయారీ, బెల్ట్‌షాపులను నిర్వహించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. చట్ట పరిధిలో కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. అనుమానితులను బైండోవర్ చేయనున్నట్లు తెలిపారు.

ఆరోగ్యశాఖలో బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

అనంతపురం మెడికల్: వైద్య,ఆరోగ్యశాఖలో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బరాయుడు, ఎస్సీ, ఎస్టీ మెడికల్ అండ్ హెల్త్ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ మేరి సుజాత డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని సూర్యనగర్‌లో ఉన్న సంఘం కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. 25 ఏళ్ల సర్వీసు పూర్తయిన వెంటనే ప్రమోషన్లు కల్పించకపోవడం సరికాదన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానానికి స్వస్తి పలకాలన్నారు. నర్సింగ్ కళాశాలలో నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన స్టాఫ్‌నర్సులకు పదోన్నతులు కల్పించి లెక్చరర్లుగా నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షురాలిగా విజయకుమారి, ప్రధాన కార్యదర్శిగా గోవిందునాయక్, ఉపాధ్యక్షులుగా అనిల్‌రాజు, మేరి సుజాత ఎన్నికయ్యారు. జిల్లా కార్యదర్శులుగా సుధీర్‌బాబు, చంద్రశేఖర్, శివకుమారి, సుధా శిరోమణి, స్వర్ణలతలను ఎన్నుకున్నారు.

వర్షానికి దెబ్బతిన్న రైల్వే పనులు

కళ్యాణదుర్గం:పట్టణ సమీపంలోని రైల్వేస్టేషన్ వద్ద చేపట్టిన సీసీరోడ్డు, మట్టిరోడ్డు పనులు శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి దెబ్బతిన్నాయి. రెండేళ్లుగా కళ్యాణదుర్గం ప్రాంతంలో రైల్వే రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. భారీ వర్షానికి సీసీ రోడ్డుకిరువైపులా ఉన్న మట్టి కోతకు గురైంది. రింగ్‌రోడ్డు నుంచి రైల్వే స్టేషన్ వరకు సీసీ రోడ్డు వేశారు. ఇరువైపులా గరుసు మట్టి ఏర్పాటు చేశారు. సుమారు రూ.కోటితో రైల్వే స్టేషన్ భవనం, సీసీరోడ్డు, మట్టి రోడ్డు పనులు ఏడాది క్రితమే పూర్తి చేశారు. కళ్యాణదుర్గం నుంచి కంబదూరు వరకు జరుగుతున్న రైల్వే పనుల్లోనూ నాణ్యత లోపించిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయమై సంబంధిత ఇంజనీరు సాయిని వివరణ కోరగా భారీ వర్షంతో కోతకు గురైన పనులను పరిశీలిస్తామని తెలిపారు.



వర్షం దాటికి రైల్వే స్టేషన్ వద్ద సీసీరోడ్డు పక్కన కోతకు గురైన మట్టి

15 నుంచి రైతు సమస్యలపై ఉద్యమం

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

అనంతపురం న్యూసిటీ: రైతు సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి ఉద్యమించనున్నట్లు రాష్ట్ర కార్యదర్శి పి.మధు తెలిపారు. అనంతపురంలో జరిగిన సీపీఎం రాష్ట మహాసభల్లో చేసిన తీర్మానాలను ఆయన శనివారం పార్టీ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై ఒకటిన్నర లక్షల హెక్టార్ల భూమి సాగులోకి రాలేదని, ఇందులో ఒక్క రాయలసీమలోనే పదిహేడున్నర లక్షల ఎకరాలు సాగుకు నోచుకోలేదన్నారు. రైతులు ఎంతటి దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారో ఇట్టే తెలిసిపోతోందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర, రుణమాఫీ అమలుకు అసెంబ్లీలో ఒక చట్టం చేసి, సరికొత్త విధానాన్ని ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలన్నారు. అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, వైఎస్సార్ జిల్లాలో ఉక్కు పరిశ్రమ, కర్నూలులో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పి విస్మరించారన్నారు. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ నెల 15 నుంచి 30 వరకు ఆందోళన చేపడతామన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు

యూత్ పాలసీ తీసుకురావాలి : యువత, విద్యార్థుల భవిష్యత్తు కోసం యూత్ పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని మధు పేర్కొన్నారు. ఈ పాలసీ ద్వారా ఉద్యోగ అవకాశాలతో పాటు, సాంస్కృతిక, క్రీడలు నిర్వహించి, వారిలోని సృజనాత్మకతను వెలికితీయొచ్చన్నారు. ఇప్పటికే కేరళ, ఒరిస్సా, కర్నాటక ప్రాంతాల్లో యూత్ పాలసీ నడుస్తోందన్నారు. యూత్‌పాలసీ కోసం సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు ఆందోళనలు చేపడుతామన్నారు.

ప్రభుత్వం నంద్యాల చుట్టూనేనా..: రాష్ట్రంలో ఏమీ లేనట్టు తెలుగుదేశం ప్రభుత్వం నంద్యాలలో మకాం వేసిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు విమర్శించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసి నెలరోజులకుపైగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు నంద్యాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఇది ఏరకంగానూ సహించలేనిదన్నారు. నంద్యాల ఎన్నికల్లో బీజేపీ కూటమితో పోటీ చేస్తున్న తెలుగు దేశం పార్టీని ఓడించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర నేత ఓబులు, సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, నేతలు నల్లప్ప, నాగేంద్ర పాల్గొన్నారు.

ఇవీ తీర్మానాలు :

- మద్యంషాపులు, బెల్టుషాపులు రద్దు కోసం ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం
- అంగన్‌వాడీ, మునిసిపల్ కార్మికులకిచ్చిన హామీలు నెరవేర్చడం
- ప్రజా సమస్యలపై రోడ్డుపైకి వస్తే పోలీసులతో కేసులు పెట్టించడం
- దళితులు, మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా పోరాటాలు

అన్నను చూసి అలవాటు చేసుకున్నా

మా అన్నయ్యది ఎడమ చేతి వాటం. అతన్ని చూసి నేను ఎడమ చేతితో రాయడం అలవాటు చేసుకున్నా.. కొత్తలో కాస్త ఇబ్బందిగా ఉన్నా.. రానురాను పనులన్నీ ఎడమ చేతితో చేయడం అలవాటై పోయింది. లెఫ్ట్‌హ్యాండర్‌గానే మిగిలిపోయాను. కొన్ని ఇబ్బందులున్నా ఎడమచేతి వాటం సరదాగా ఉంది.

– డాక్టర్ ఇంతియాజ్,
ఫిజియోథెరపిస్టు,
ఆదిమూర్తినగర్, అనంతపురం



చిన్నప్పుడు మాన్పించాలని చూశారు


ఎడమ చేతి వాడకం..తొలి రోజుల్లో చాలా ఇబ్బంది పెట్టింది. తల్లిదండ్రులతో పాటు మా మాస్టార్లు లెఫ్ట్‌హ్యాండ్‌ను వాడొద్దనే వారు. మాన్పించడానికి చాలా ప్రయత్నం చేశారు. దాంతో కుడిచేత్తో కూడా రాయడమూ నేర్చుకున్నాను. కానీ పనులన్నీ ఎడమ చేతితో చేసినంత సౌకర్యవంతంగా కుడి చేత్తో చేయలేనేమోననిపిస్తుంది. ఏదేమైనా రెండు చేతులతో పనులు చేసేంత నైపుణ్యం సాధించగలగడం ఆనందంగా ఉంది.

– జి.కృష్ణ, లైబ్రేరియన్,
ఆత్మకూరు గ్రంథాలయం



చేతి వాటాన్ని మార్చిన ప్ర

నల్లమాడ: మండలంలోని చౌటకుంట
చెందిన ఆర్.శ్యామల.. ఏడేళ్ల వయసులో
ప్పుడు ఆడుకుంటూ కిందపడడంతో కుడి
విరిగింది. తల్లిదండ్రులు వెంటనే నాటువై
తో కట్టు కట్టించారు. ఫలితం లేకపోవ
ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించారు. అ
పరిస్థితి విషమించి, కుడిచేయి ఏ పనీ చేయ
వీలులేకుండా మారిపోయింది. అప్పటి
శ్యామల తన దినచర్యలన్నీ ఎడమ
చేయడం మొదలుపెట్టింది. తొలుత కాస్త క
అనిపించినా.. రానురాను అలవాటైపోయి
ఆమె అంటున్నారు. ప్రస్తుతం బీమా మిత్ర
రైతు మిత్రగాను ఆమె పనిచేస్తున్నారు.



వందమందిలో ఉన్నా కొందరే ఇతరులను త్వరగా ఆకర్షిస్తారు. ఇలాంటి వారిలో ఎడమ చేతి వాటంతో ఉండే వారు ముందు వరుసలో ఉంటారు. విభిన్నమైన శైలితో కనపడే వీరు అందరి దృష్టిని త్వరగా ఆకట్టుకుంటారు. టెస్టోస్టిరాన్ హార్మోన్స్ మెదడులో ఎడమ వైపు ఎక్కువగా ఉండే వాళ్లకే ఎడమ చేతివాటం వస్తుందని వైద్య నిపుణులు అంటున్నారు. వీరికంటూ చరిత్రలో ఓ రోజును కేటాయించడం హర్షణీయం. ప్రపంచంలోని మేధావులు ఎక్కువగా ఎడమచేతి వాటంగలవారేనని ఓ అధ్యయనం వెల్లడించింది. వీరి ప్రత్యేకతను చాటేందుకే ప్రతి ఏటా ఆగస్టు 13న లెఫ్ట్ హ్యాండర్స్ డేగా జరుపుకోవాలని ఐకరాజ్య సమితి తీర్మానించింది. ఈ మేరకు జిల్లాలో లెఫ్ట్ హ్యాండర్స్ డే జరుపుకునేందుకు ఎడమ చేతి వాటం ఉన్న వారంతా ఏకమయ్యారు.

– అనంతపురం కల్చరల్

కుడి ఎడమైతే..

సందర్భం: నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

వాటం.. విభిన్నం

ఎడమ చేతి వాటం ఎందుకొస్తుందో నిర్దిష్టంగా చెప్పలేమని, అయితే జీన్స్ వల్లనూ, వంశపారంపర్యంగానూ చాలా మందిలో ఎడమ చేతి వాటం ఉంటుందని అనంతపురానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బాలాకుమారి అంటున్నారు. కొందరిలో పరిసరాల ప్రభావంతో ఈ అలవాటు ఉంటుంది. ఊహాశక్తి లోను, కంటి చూపులోనూ ఎడమ చేతి వాటం ఉన్న వారు కాస్తా ఇతరుల కంటే ప్రత్యేకంగా ఉంటారు. ముఖ్యంగా కవలల్లో ఒకరికి ఎడమ చేతి వాటం వచ్చే అవకాశముంటుంది. ఈ అలవాటు ఉన్న ఆడవాళ్లు మరింత సామర్థ్యంతో కనబడతారు.

ఇబ్బందులూ ఉన్నాయి

ఎడమ చేతి వాటం వల్ల వారు పడే ఇబ్బందులు చాలానే ఉన్నాయి. మార్కెట్లో ఉత్పత్తయ్యే చాలా వస్తువులు కుడిచేతి వాటం దారులకు అనువుగా ఉంటాయి. ఇలాంటి వాటిలో కత్తెరలు, క్యాన్ ఓపనర్లు, ఎక్కువగా ఉన్నాయి. వీటిని ఉపయోగించడంలో ఎడమచేతి వాటం దారులకు ఇబ్బందులు తప్పవు. కంప్యూటర్ కీ బోర్డులోని నంబర్ కేసును ఉపయోగించాలన్నా, మౌస్ వాడకంలోనూ ఇబ్బంది పడుతుంటారు. అన్నింటి కంటే ఎక్కువగా కెమరా బటన్ కుడివైపు ఉండడం వలన ఫొటోలు సరిగా తీయలేరన్నది చాలా మంది అంటుంటారు.

క్రీడల్లో వీరు మేటి

మహాత్మగాంధీ, అమితాబ్‌బచ్చన్, సచిన్ టెండూల్కర్.. వీరందరూ వేర్వేరు రంగాలకు చెందిన వారైనా, వీరందరికీ ఒకేరకమైన ప్రత్యేకత ఉంది. అదే ఎడమ చేతి వాటం. వీరికి కొన్ని ఇబ్బందులున్నట్టే చాలా ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. దానిని చూసి మురిసిపోయే వాళ్లూ ఉన్నారు. అవేమంటే అత్యధిక భాషా పరిజ్ఞానం కలవారు. గణితంలో, ఇంజనీరింగ్‌లో ప్రావీణ్యం కలవారు ఎక్కువగా లెఫ్ట్‌హ్యాండర్సే ఉన్నారు. ప్రధానంగా క్రీడల్లోనూ వీరెక్కువగా రాణిస్తున్నారు. క్రికెట్, టెన్నిస్‌బాల్, బేస్‌బాల్, స్విమ్మింగ్ లాంటి వాటిలో వీరు ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

చిన్నప్పటి నుంచే...

రాయదుర్గం అర్బన్:

తనకు చిన్నప్పటి నుంచే ఎడమచేతి
రాయడం అలవాటైందని రాయదుర్గాని
చెందిన కాసుల కృష్ణమోహన్ కుమా
తేజస్విని అంటున్నారు. స్థానిక గర్ల్
హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న
తేజస్విని భోజనం మాత్రం కుడి చేత్తో
మిగిలిన అన్ని పనులు ఎడమ చేతి
చేస్తుంటారు.

ఎడమ చేతి వాటంలో నే

మడకశిరరూరల్ :

తనది చిన్నప్పటి నుంచి ఎడమ చేతి వాటమని అంటున్నారు... మడకశిరకు చెందిన ఆంజనేయులు కుమారుడు కె.రామచంద్ర. ఇదే అలవాటు తన కుమారుడు రాజీవ్ శ్రీవాస్తవకు కూడా వచ్చిందని, అతను కూడా పనులన్నీ ఎడమ చేతితోనే చేస్తుంటారని తెలిపారు.

మేధావుల అలవాటు

రొద్దం:

పుట్టినప్పటి నుంచి తాను ఎడమ చేతి వాటంతో రాయడం, ఇతర పనులు చేస్తుండడం అలవాటలని రొద్దం మండల వాసి బి.నారాయణరెడ్డి అంటున్నారు. ప్రపంచంలోని చాలా మంది మేధావులు ఎడమ చేతి వాటం ఉన్న వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.



ఆనందంగా ఉంది

ఎడమ చేతి వాటం రావడమనేది నాకైతే చాలా ఆనందంగా ఉంది. ఎంతమందిలో ఉన్నా నన్ను అందరూ ప్రత్యేకంగా చూస్తుంటారు. చాలా వరకు తల్లిదండ్రులు ఎడమ చేయి వాడొద్దంటారు. కానీ మా పేరెంట్స్ మాత్రమం నన్ను ప్రోత్సహిస్తూ వచ్చారు.


– ముచ్చుకోట రంజిత,
నర్సింగ్ విద్యార్థిని,
అనంతపురం



ఎడమే బలం

బ్రహ్మసముద్రం:

మండలంలోని వేపలపర్తికి చెందిన కార్పెంటర్ ధనుంజయ ఎడమ చేతి వాటంతో పనులు సునాయసంగా చేస్తుంటారు. ప్రతి పనీ ఎడమ చేతితో చేయడం అలవాటు చేసుకున్నారు. తనకు కుడి చెయ్యి కంటే ఎడమచేతితో పనిచేయడం సౌకర్యవంతంగా ఉంటుందని, ఎడమ చేతి వాటంలోనే బలం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.



ప్రమాదం





ర్వరి





యామిని వర్ణించమూ..

విప్ యామినీబాల దత్తత గ్రామంలో అన్నీ సమస్యలే



గ్రామం: ఆకులేడు
నియోజకవర్గం: శింగనమల
జనాభా: 1,303
ఓటర్లు: 910
దత్తత తీసుకున్నది: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యామినీబాల

వృత్తి రీత్యా ఆమె ఓ ఉపాధ్యాయురాలు. సమాజ పరిణామం.. మార్పులు.. అభివృద్ధి అనే విషయాలపై ఇతరుల కన్నా ఆమెకు కాస్త ఎక్కువగా తెలుసు. ఈ విషయాలన్నీ తన వద్ద చదువుకున్న పిల్లలకు ఆమె నేర్పిన విద్యనే. ఉపాధ్యాయురాలిగా ఉంటే ఈ సమాజాన్ని తాను మార్చలేననుకున్నారో... ఏమో! రాజకీయాల్లో అడుగు పెట్టారు. 2014 సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించారు. అంతటితో ఆగకుండా విప్ పదవిని సైతం ఆమె దక్కించుకున్నారు. ఆమెనే శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే యామినీబాల. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉన్నా.. తనకు రాజకీయ పట్టాభిషేకం చేసిన శింగనమల నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. ఆఖరుకు దత్తత గ్రామ రూపురేఖలను సైతం మార్చలేకపోయారు. ఈ విషయంపై ఆకులేడు గ్రామస్తులను అడిగితే.. యామిని వర్ణించమూ.. మా బాధలు అంటూ వాపోతున్నారు.



ఆకులేడులో డ్రెయినేజీ లేకపోవడంతో రోడ్డుపై నిలిచిన మురుగునీరు



డ్రెయినేజీలు లేకుండానే వేసిన సీసీ రోడ్లు

శింగనమల: నియోజకవర్గంలోని ఆకులేడు గ్రామాన్ని రెండేళ్ల క్రితం ప్రభుత్వ విప్ యామినీ బాల దత్తతకు తీసుకున్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆ సమయంలో స్థానికులకు ఆమె హామీనిచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య, పంట సాగుకు హెచ్చెల్సీ నీరు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లు, గృహ నిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్వయం ఉపాధి రంగాలలో నిలదొక్కుకోవాలనే వారికి సబ్సిడీ రుణాల మంజూరు... ఇలా ఒక్కటేమిటీ.. హామీలపై హామీలు గుప్పించారు. రాష్ట్రంలో

టీడీపీ ప్రభుత్వం ఏర్పాటైన ఈ మూడేళ్లలో..

యామినీబాల దత్తతకు తీసుకున్న ఈ రెండేళ్లలో 1,303 మంది జనాభా ఉన్న ఆకులేడు గ్రామంలో తాగునీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారు. మిగిలిన హామీలు నీటి మీద రాతలయ్యాయి.

ఆకులేడు.. సమస్యలు బోలెడు

- గ్రామంలో చాలామందికి వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు, దరఖాస్తు చేసుకున్నా.. అధికారులు మంజూరు చేయడం లేదనే ఆరోపణలున్నాయి.
- గ్రామంలో ఎటు చూసినా ఒక్క మురికి కాలువ కూడా కనిపించదు.
- మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో నీటి నిల్వలు పెరిగి దోమలు వృద్ధి చెందాయి. విష జ్వరాల బారిన పడి స్థానికులు ఇబ్బంది పడుతుంటారు.
- ఈ ఏడాది మే నెల వరకు తాగునీటి కోసం స్థానికులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు పెరిగి, కొద్ది మేర నీటి సమస్య తీరింది. అయితే శాశ్వత పరిష్కారం మాత్రం లేదు.
- గృహ నిర్మాణాల కోసం అర్హులైన పలువురు ఎదురు చూస్తున్నారు.
- గ్రామం పక్కనే టైర్లు కాల్చే ఫ్యాక్టరీ ఉంది. ఈ పరిశ్రమ నుంచి విపరీతమైన కాలుష్యం వెదజల్లబడుతోంది. దీంతో స్థానికులు పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించకపోవడంతో గ్రామస్తులే నేరుగా రెండు దఫాలుగా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు.
- గార్లదిన్నె– ఆకులేడు గ్రామాల మీదుగా ఉన్న కాలువకు హెచ్చెల్సీ నీరు విడుదల చేస్తే నాలుగు వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంది. ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేకపోయారు.

మా కాలనీ గురించి పట్టించుకోలేదు



ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఎర్త్ కారణంగా ఇళ్లకు కూడా కరెంట్ వస్తోంది. దీంతో షాక్‌కు గురవుతున్నాం. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపినా.. వారు పట్టించుకోవడం లేదు. వీధి లైట్లు లేవు, మురికి కాలువలూ లేవు.

– లక్ష్మీనారాయణ, ఆకులేడు

పక్కా గృహం మంజూరు చేయలేదు



ఇల్లు లేకపోతే బంధువుల ఇంటిలో బాడుగకు ఉంటున్నాను. గృహ నిర్మాణాల కోసం చాలాసార్లు అర్జీలు ఇచ్చాను. ఇంతవరకూ అతీగతి లేదు. నాలాగే ఇల్లు లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.

– నరసింహులు, ఆకులేడు

వీగిపోయిన అవిశ్వాసం

- సజావుగా షీప్ ఫెడరేషన్ ప్రత్యేక సమావేశం
- అధ్యక్షుడు రామకృష్ణతో పాటు ఆరుగురు హాజరు
- మంత్రి బంధువు రంగంలో దిగడంతో మారిన డైరెక్టర్లు



షీప్ ఫెడరేషన్ ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న అధ్యక్షుడు, డైరెక్టర్లు, ఈఓ, డీడీఏహెచ్



అవిశ్వాసం వీగిపోవడంతో ఆనందంతో బయటకు వస్తున్న అధ్యక్షుడు చిట్రా రామకృష్ణ, ఆయన మద్దతుదారులు

అనంతపురం అగ్రికల్చర్:

ఉత్కంఠ రేపిన గొర్రెల మేకల పెంపకందారుల సహకార సంఘాల జిల్లా సమాఖ్య (షీప్ ఫెడరేషన్) ప్రత్యేక పాలక వర్గ సమావేశం శనివారం సాఫీగా జరిగిపోయింది. ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫెడరేషన్‌కు రిజిస్ట్రార్ హోదాలో ఉన్న పశుసంవర్ధకశాఖ జేడీ బి.సన్యాసిరావు అనారోగ్య కారణాలతో గైర్హాజరు కాగా ఆయన స్థానంలో ఆ శాఖ డీడీ డాక్టర్ కె.సుబ్రమణ్యం, ఫెడరేషన్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.కాంతమ్మ సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం అనే ఏకైక అజెండాతో సాగింది. అవిశ్వాస తీర్మానం పెట్టిన ఉపాధ్యక్షుడు, మరో నలుగురు డైరెక్టర్లు గైర్హాజరు కావడం, అధ్యక్షుడితో పాటు ఆయనకు మద్దతుగా మరో ఆరుగురు డైరెక్టర్లు హాజరయ్యారు.

ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కాగా, అధ్యక్షుడు చిట్రా రామకృష్ణ, డైరెక్టర్లు సి.శివయ్య, ఎస్.సత్యనారాయణరెడ్డి, పి.ధనుంజయ, కె.సుబ్రమణ్యం, కె.సంగప్ప, బీసీ వీరన్న 11.10 గంటలకు వచ్చారు. ఉపాధ్యక్షుడు బాలాంజనేయులు, డైరెక్టర్లు ఆదినారాయణ, జయమ్మ, మలన్న, లక్ష్మీనారాయణ కోసం అరగంట పాటు వేచిచూశారు. 11.40 గంటలకు అవిశ్వాస తీర్మానంపై ప్రక్రియ ప్రారంభించిన అధికారులు 12.10 గంటలకు ముగించారు. అవిశ్వాస తీర్మానానికి మద్దతు లేకపోవడంతో వీగిపోయినట్లు అధికారులు ప్రకటించారు.

సమావేశం తర్వాత అధ్యక్షుడు రామకృష్ణ, ఆయన మద్దతుదారులు ఆనందం వ్యక్తం చేశారు.

రంగంలోకి మంత్రి బంధువు

కొంతకాలంగా ఫెడరేషన్‌లో నెలకొన్న వివాదాల కారణంగా ఉపాధ్యక్షుడు, మరో ఆరుగురు డైరెక్టర్లు కలిసి అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం పెడుతున్నట్లు పశుశాఖ జేడీ బి.సన్యాసిరావుకు వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈనెల 11న అవిశ్వాస తీర్మానంపై ప్రత్యేక సమావేశం ఉంటుందని రిజిస్ట్రార్ హోదాలో జేడీ ప్రకటించారు. అదే రోజు మహాజన సభ ఉంటుందని ముందుగా ప్రకటించి తర్వాత వాయిదా వేసినా జిల్లా నలుమూలల నుంచి 11వ తేదీ పెద్ద సంఖ్యలో పశుశాఖ కార్యాలయానికి తరలివచ్చారు. అనారోగ్య కారణాలతో జేడీ హాజరుకాకపోవడంతో ప్రత్యేక సమావేశం శనివారానికి వాయిదా వేశారు. గత 15 రోజులుగా అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం ఇచ్చిన ఎనిమిది మంది ఏకతాటిపై ఉంటూ వచ్చారు. అవిశ్వాసం నెగ్గడానికి అవసరమైన మెజార్టీ ఉండటంతో అధ్యక్షుడు మార్పు అనివార్యమని అందరూ భావించారు. ఈ క్రమంలో 11వ తేదీ అందరూ పశుసంవర్ధకశాఖ కార్యాలయానికి చేరుకోవడం, అక్కడ పరస్పరం వాదులాటకు దిగడం, చాలా మంది సొసైటీ అధ్యక్షుడు ఫెడరేషన్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం రాజకీయ రంగు పులుముకోవడంతో అధ్యక్షుడు రామకృష్ణ వర్గం అప్రమత్తమై మంత్రి పరిటాల సునీత సమీప బంధువును ఆశ్రయించడం, ఆయన రంగంలోకి దిగడంతో తారుమారైనట్లు చెబుతున్నారు. కొంత కాలంగా అసమ్మతి వర్గంలో ఉన్న ఎస్.సత్యనారాయణరెడ్డి, బీసీ వీరన్న, పి.ధనుంజయ అనే ముగ్గురు డైరెక్టర్లను ఎలాగోలా లాక్కుపోవడంతో అవిశ్వాస తీర్మానం ప్రణాళిక బెడిసికొట్టినట్లు తెలుస్తోంది. శనివారం జరిగిన ప్రత్యేక పాలక వర్గ సమావేశానికి కూడా రాప్తాడు నియోజక వర్గానికి చెందిన ఓ అధికార పార్టీ నాయకుడు అందరినీ పిలుచుకువచ్చి సమావేశం ముగిసేదాకా పశుశాఖ కార్యాలయంలోనే మకాం వేయడం విశేషం.

16 నుంచి అమ్మకానికి ఏపీ డెయిరీ పాలు



ప్యాకింగ్ కవర్లు ఆవిష్కరించిన డెయిరీ డీడీ శ్రీనివాసులు, ఇతర సిబ్బంది

అనంతపురం అగ్రికల్చర్: ప్రైవేట్ డెయిరీలకు ధీటుగా ప్రభుత్వ డెయిరీ పాలు కూడా వినియోగదారులకు అందుబాటులోకి తేవాలని ఏపీ డెయిరీ అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు శనివారం స్థానిక డెయిరీ ప్రాంగణంలో డీడీ ఎం.శ్రీనివాసులు అధ్వర్యంలో డెయిరీకి సంబంధించి అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమావేశమై స్థానికంగా అమ్మకాలపై చర్చించారు. ఈనెల 16వ తేదీ నుంచి 14 ప్రాంతాల్లో అమ్మకాలను ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు. నాణ్యమైన పాల ప్యాకెట్లు అందుబాటులోకి తెస్తున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు. ఈనెల 16న ఎస్‌బీఐ కాలనీ (ఓబులేసు), రామచంద్రనగర్ (కాటమయ్య), కలెక్టర్ ఆఫీస్ (ఉజ్జినప్ప), టవర్‌క్లాక్, కోర్టు రోడ్డు (సర్వేశ్వర), విజయక్లాత్ సెంటర్ (పెద్ద అంజి), బసవన్న కట్ట (చిన్న అంజి), మారుతీనగర్ (మురళి), గుత్తిరోడ్డు (ఆటో రమణ), పీటీసీ మైదానం (రమణ), విజయనగరకాలనీ, చౌడేశ్వరికళ్యాణ మండపం (బాయిలర్ ఓబులేసు), నీలిమా థియేటర్ (గౌస్), లలితాకళా పరిషత్ (మునీర్), మున్నానగర్ (శేఖర్), బుడ్డప్పనగర్ (కార్‌బాషా) ప్రాంతాల్లో డెయిరీ సిబ్బంది ద్వారా అమ్మకాలు ఉంటాయని డీడీ తెలిపారు.

'తొలగించిన గోపాలమిత్రలను తీసుకోవాలి'



గోపాలమిత్ర అసోసియేషన్ నాయకులు

అనంతపురం అగ్రికల్చర్: తొలగించిన 66 మంది గోపాలమిత్రలను విధుల్లోకి తీసుకోవాలని అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఆర్ట్సకళాశాల ప్రాంగణంలో శనివారం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కేఎన్ కిష్టప్ప, కార్యదర్శి ఎస్.పెద్దన్న, కమిటీ సభ్యులు కె.రామాంజి, ఎం.గురివిరెడ్డి, సలహాదారుడు ఎం.వెంకటశివారెడ్డి తదితరులు సమావేశమై తొలగించిన గోపాలమిత్రల అంశంపై చర్చించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (డీఎల్‌డీఏ)లో 18ఏళ్లుగా పనిచేస్తూ గ్రామాల్లో పాడి రైతులకు సేవలందిస్తున్నామన్నారు. ఈ క్రమంలో తమ డిమాండ్ల సాధనకు గతంలో సమ్మె చేశామని, అందులో ఉద్దేశపూర్వకంగా 66 మందిని తొలగించడం అన్యాయమన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని గతంలో జాయింట్ కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించామని గుర్తు చేశారు. అకారణంగా తొలగించిన 66 మంది గోపాలమిత్ర కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వారికి మద్దతుగా నిలవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఐదు రోజుల్లోగా తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరోసారి జిల్లా వ్యాప్తంగా గోపాలమిత్రలు విధులు బహిష్కరించి ఆందోళన చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సమావేశంలో చర్చించిన అంశాలపై శనివారం డీఎల్‌డీఏ చైర్మన్ ఏ.రాధాక్రిష్ణయ్యను కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు. డీఎల్‌డీఏ ఈవో, పశుశాఖ జేడీ, కలెక్టర్‌ను కూడా కలిసి వినతి పత్రాలు అందజేస్తామని తెలిపారు.

57 మండలాల్లో వర్షపాతం

అనంతపురం అగ్రికల్చర్: జిల్లాలో తేలికపాటి వర్షాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు 57 మండలాల పరిధిలో 7.2 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. రాయదుర్గం 35.9 మి.మీ, యాడికి 33.9 మి.మీ, కళ్యాణదుర్గం 30.4 మి.మీ, బెళుగుప్ప 29.7 మి.మీ, బ్రహ్మసముద్రం 27.2 మి.మీ, ఉరవకొండ 26.4 మి.మీ, వజ్రకరూరు 23.9 మి.మీ, శెట్టూరు 20.3 మి.మీ, రొళ్ల 16.3 మి.మీ, తనకల్లు 14.4 మి.మీ, గుత్తి 14.1 మి.మీ, అమరాపురం 13.6 మి.మీ, పెద్దవడుగూరు 12.3 మి.మీ, అగళి 12.1 మి.మీ, గుమ్మగట్ట 11.7 మి.మీ, కుందుర్పి 11.3 మి.మీ వర్షపాతం నమోదైంది. మరో 10 మండలాల్లో తేలికపాటి వర్షం పడగా 31 మండలాల్లో చిరుజల్లులు నమోదయ్యాయి. రానున్న మూడు రోజుల్లో జిల్లాకు వర్షసూచన ఉన్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి

అనంతపురం మెడికల్: మాతాశిశు మరణాలు అరికట్టడంలో భాగంగా హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటరమణ సూచించారు. శనివారం తన చాంబర్‌లో ప్రోగ్రాం ఆఫీసర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి ప్రసవం అయ్యే వరకు, ఆ తర్వాత వైద్య సిబ్బంది పర్యవేక్షణ ఉంచాలన్నారు. పీహెచ్‌సీల్లో బయోమెట్రిక్‌ను తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రోగ్రాం ఆఫీసర్లు తరచూ తనిఖీలు చేసి నిర్లక్ష్యంగా ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను వంద శాతం వేయించేలా చూడాలని చెప్పారు అనంతరం తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, చంద్రన్న సంచార చికిత్స, 108 వాహనాలు తదితర సేవలపై చర్చించారు. సమీక్షల్లో అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పద్మావతి, డీఐఓ డాక్టర్ పురుషోత్తం, పీఓడీటీటీ సుజాత, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ యుగంధర్, డెమో ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సేవలు మెరుగుపరుస్తాం

సాక్షి ఎఫెక్ట్..



గైనిక్ ఇన్‌చార్జ్ హెచ్‌ఓడీ డాక్టర్ సంధ్య, రేడియాలజిస్టు డాక్టర్ దీపతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ జగన్నాథ్

అనంతపురం మెడికల్: ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో స్కానింగ్ సేవలు మెరుగుపరుస్తామని సూపరింటెండెంట్ డాక్టర్ జగన్నాథ్ తెలిపారు. రేడియాలజిస్టుల కొరత, అల్ట్రాసౌండ్ స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణులు పడుతున్న కష్టాలపై 'నిరీక్ష ణ..ఓ పరీక్ష' శీర్షికతో శనివారం సాక్షిలో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. గైనిక్ విభాగం ఇన్‌చార్జ్ హెచ్‌ఓడీ డాక్టర్ సంధ్య, రేడియాలజిస్ట్ డాక్టర్ దీపను తన చాంబర్‌కు పిలిపించి పరిస్థితిపై ఆరా తీశారు. లిఖిత పూర్వకంగా సంజాయిషీ కోరారు. స్కానింగ్ సేవల్లో జాప్యం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. ఇదే సమయంలో అనధికారికరంగా సెలవులో వెళ్లిన డాక్టర్ వసుంధర, డాక్టర్ పద్మలపై చర్యలకు డీఎంఈకి లేఖ రాస్తున్నట్లు చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే ఎవరినీ ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

స్కానింగ్ గదిలో ప్రత్యేక బెంచీలు : అల్ట్రాసౌండ్ స్కానింగ్ గది వద్ద నిత్యం పెద్ద సంఖ్యలో గర్భిణులు, ఇతర వ్యాధిగ్రస్తులు నిరీక్షిస్తుండటాన్ని సీరియస్‌గా పరిగణించిన డాక్టర్ జగన్నాథ్ తక్షణ చర్యలు చేపట్టారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్నను పిలిపించి అల్ట్రాసౌండ్ గదిలో ప్రత్యేకంగా బెంచీలు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకున్నారు. సెక్యూరిటీ సూపర్‌వైజర్ ఫరూక్‌ను పిలిపించి స్కానింగ్ గది వద్ద రోగుల బంధువులు కూర్చోకుండా చూడాలని ఆదేశించారు. స్కానింగ్‌కు వచ్చే వారికి ప్రత్యేకంగా టోకెన్ పద్ధతిని అమల్లోకి తెచ్చారు. దీంతో శనివారం పరీక్షల కోసం వచ్చిన వారికి టోకన్లు ఇచ్చి గది బయట వేచి చూడకుండా లోపల కూర్చునే ఏర్పాట్లు చేశారు.

పట్టుగూళ్ల ధరలు

హిందూపురం మార్కెట్‌లో ధరలు కిలోల్లో

బైవోల్టీన్	కనిష్ట ధర రూ: 281	గరిష్ట ధర రూ: 437
సీబీ	కనిష్ట ధర రూ: 233	గరిష్ట ధర రూ: 378



శ్రీ లక్ష్మీవెంకటేశ్వర డ్రైవింగ్ స్కూల్

■ ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ, హౌసింగ్ బోర్డ్, 'లా' కాలేజ్ ఎదురుగా. అనుభవజ్ఞులైన డ్రైవర్లచే మంచి శిక్షణ ఇవ్వబడును. లేడిస్‌కి హౌస్ పికప్ & డ్రాపింగ్ సౌకర్యం. సెల్: 8142250219. [A-597594]

WANTED VEHICLE

■ TATA Indigo, ఇండికా DLX, SANTRO గ్యాస్ అప్రూవ్‌డ్ / డీజిల్ పాత మోడల్ / కొత్త మోడల్ వెహికల్ కావలెను. అమ్మదలచిన వారు సంప్ర॥ సెల్: 8142250219. [A-597595]



ఇల్లు కట్టించి ఇవ్వబడును

■ అనంతపురం. RTC బస్టాండు దగ్గర్లో, 2.5 సెంట్లు, పడమర ఫేస్ – ఉత్తర సింహద్వారం గల ఇల్లు 42 లక్షలకే కట్టించి ఇవ్వబడును. 1 ఫ్లాట్ మాత్రమే కలవు. సంప్ర: 9966738330, 9949999621. [A-597577]

SHOP FOR SALE

■ ATP, కమలానగర్, డా॥ బాలరామిరెడ్డి స్కిన్ క్లినిక్ ఎదురుగా, SRS కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 షాపుల అమ్మకానికి కలవు. ఆసక్తిగల వారు సంప్ర: 9494751558, 8099980856. [A-597587]

PLOT FOR SALE

■ కళ్యాణదుర్గం పట్టణంలో, RTC బస్టాండుకు అతి సమీపంలో 2.5 సెంట్లు (26 x 42) ప్లాట్లు అమ్మకానికి కలవు ప్లాట్లు పరిమితం. సంప్రదించండి: 9441764447, 8317698451. [A-597590]

■ DTCP ప్లాట్లు, అనంతపురం నుండి బెంగుళూరు వెళ్ళే నేషనల్ హైవేకి ప్రక్కన కమర్షియల్ మరియు రెసిడెన్షియల్ ప్లాట్లు తక్కువ ధరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. సెల్ : 9652433723. [A-3293]

■ అనంతపురం టౌన్, బళ్ళారి రోడ్డు, సౌభ్యానగర్ Opp. మ్యారేజ్ హాల్, Plot - 62, 4 Cents 30L. ఫోన్: 9441922102. [H-618587]

FLAT FOR SALE

■ AP నూతన రాజధాని అమరావతిని ఆనుకొని అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు అతి తక్కువ ధరకే కలవు. రూ.16,00,000/– మాత్రమే. ✆0863–2261313, 94904 51313 [G-46]

FOR SALE

■ DTCP approved plots near kia motors, Opp Bel, Easy payment option available. Contact: 76761000 09, www.royalprovince.com [WB-17989]

కమర్షియల్ స్పేస్ బాడుగకు

■ ATP, నడిమివంక దగ్గర, జన్మభూమి నగర్ మెయిన్ రోడ్‌కు, 1st ఫ్లోర్ నందు 3,000 చ.అ. అన్ని సౌకర్యాలతో బాడుగకు కలదు. ఆఫీస్‌లు, బ్యాంక్, ఫైనాన్స్, వాణిజ్య సంస్థలు సంప్ర: 9440566438, 248599. [A-597580]

FOR RENT

■ Under Ground Office Space (3500 sft) Available at Kamala Nagar, Anantapur. Cont: 9440926616. [A-3292]

HOUSE FOR SALE

■ ATP, ఆదర్శనగర్‌లో 5 సెంట్ల స్థలంలో 2 పోర్షన్లు కల్గిన ఇల్లు అమ్మబడును. బ్యాంకు లోన్ సౌకర్యం కూడా కలదు. డైరెక్ట్‌గా సంప్రదించండి (నో బ్రోకర్స్) 9985958360. [A-597540]

ఇల్లు బాడుగకు

■ ATP, గుత్తి రోడ్, మార్కెట్ యార్డ్ ఎదురుగా, J.B. డాబా వెనుక, నార్త్ ఫేస్–డబుల్ బెడ్ రూమ్ హౌసెస్ – 2 కలవు – (రెంట్ 5,500) పార్కింగ్ సౌకర్యం కలదు. 8341919765. [A-597543]

SHOP FOR RENT

■ ATP టౌన్, త్రివేణి టాకీస్ దగ్గర, బజాజ్ షోరూమ్ ప్రక్కన – పద్మావతి బిల్డింగ్ నందు షాపు రూము బాడుగకు కలదు. సంప్ర: 7386238433. [A-597596]

HOUSE FOR SALE

■ ATP, కళ్యాణదుర్గం రోడ్, జొన్నా ఐరన్ మార్ట్ ఎదురుగా, కాలనీల మధ్యలో 30'x25' వెడల్పుగల తారు రోడ్లు, ప్లాంటేషన్, భూగర్భ డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్, ఓవర్‌హెడ్ ట్యాంక్ మొ॥ సౌకర్యాలతో ఏర్పడుతున్న లేఔట్‌లో 100% వాస్తు మోడ్రన్ ఎలివేషన్స్‌తో కొత్తగా నిర్మించబడుతున్న 50 ఇండ్ల (ROW Houses) సముదాయము. సెల్: 9063552577, 8978699296. [A-2563]



EDUCATION

■ **Inter - Fail - No Problem.** Join Degree (4Y). Competitive Coaching (1Y), Degree (3Y). 9985874048, 7989564615. [C-617061]

■ అనంతపూర్ శ్రీ సర్వోదయ ITIలో SC, ST, BC, మైనార్టీలకు ఎలక్ట్రికల్, ఫిట్టర్, సివిల్ కోర్సులు ఉచితం. ఇతరులకు ఫీజ్. పాసైన వెంటనే ఉద్యోగావకాశం. 94402 02888. [NA-7144]

■ **D.Ed 2017-19 Batch 25K/2** years D.Ed 2016-18 & 2017-19 Batch 50K/2 years. Contact: 8310 354447 Ananthapuram (No Agents) [H-693817]

■ **Medical Registration MBBS,** BDS, BA, MS, BUMS, ANM, GNM, D.Ed, B.Ed, D-Pharma more details. SMS/Whatsapp : 9893869473 [H-691403]

మహాలక్ష్మి ITI

■ ఎలక్ట్రీషియన్, ప్లంబర్, డీజిల్ మెకానిక్ కోర్సులకు, అడ్మిషన్లు జరుగుచున్నవి. మహాలక్ష్మి ITI, వేణుగోపాల్ నగర్, నారాయణ కాలేజ్ దగ్గర, ATP. 9989376326, 9177735074. [A-3265]

అనోఖా స్పోకెన్ ఇంగ్లీష్ A/C

■ ఇంగ్లీష్ రాకపోతే ఫీజు వాపస్. మా వద్ద ఇంగ్లీషు నేర్చుకుంటే బ్యాంక్ & అన్ని పోటీ పరీక్షల్లో మీరే నెంబర్: 1, సంప్ర : టవర్‌క్లాక్ దగ్గర, శ్రీరామ్ చిట్స్ ఎదురుగా, ATP. 9618220290, 8328557662. [A-8440]

DIPLOMA TUITIONS

■ డిప్లమో, B.Tech Subjects టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌చే ట్యూషన్ చెప్పబడును. రుద్రంపేట, మెయిన్ రోడ్, రామిరెడ్డి కాంప్లెక్స్. సంప్ర: 7989238379, 9703184767. [A-3288]

నృత్య శిక్షణ

■ భరతనాట్యం – కూచిపూడి శిక్షణ 4 సం॥ నుండి 40 స॥ వారి వరకు బ్రాంచ్‌లు రాంనగర్, సాయినగర్, పాతవూరు, జీసస్‌నగర్. సెల్ : 7032570886. [A-3295]

ACE SPOKEN ENGLISH

■ మీ ఇంట్లో ఉంటూ ప్రతి రోజూ 1 గం॥ ఫోన్ ద్వారా ఇంగ్లీష్ నేర్చుకోవాలనుకుంటున్నారా? (5 am to 11 pm), మీ ఇంట్లోనే హోమ్‌ట్యూషన్ లేదా ఇన్‌స్టిట్యూట్‌లో ట్రైనింగ్ కొరకు 9440741997 (Since:2006) [A-597589]

ADMISSIONS

■ వెటర్నరి, అగ్రికల్చర్ డిప్లొమా కోర్సుల అడ్మిషన్స్ లాస్ట్ డేట్: 16.08.2017, NGR Jr. కాలేజ్, మదనపల్లి, ✆ 9502491901, 9441574659. [T-434]

■ ఉచిత హాస్టలుతో కూడిన ఉచిత చదువులు నర్సింగ్ MLT, ITI, N.G.R. Jr. కాలేజ్, మదనపల్లి, సంప్రదించండి సెల్: 9441574659, 9502491901. [T-421]

SPOT ADMINISSION 2017

■ **SPOT ADMINISSION 2017** B.Sc (Agricuture), B.A.M.S, M.B.B.S. Cont: 9177379123, 9492028760, www.stenora.in [K-863601]

CA-CPT/IPCC

■ **CA Faculty ఆధ్వర్యంలోCA-CPT/IPCC,** ICMA Foundation & Inter Fail అయిన విద్యార్థులకు కోచింగ్ Study Hours, Test Programme Conduct చేయుచున్నారు. అడ్మిషన్లు జరుగుచున్నవి. Contact : సాయిస్నేహ అకాడమి, రాజు రోడ్డు, అనంతపురము. 9849854875 [A-3287]



సప్లయర్స్ సామాన్లు అమ్మబడును

■ సప్లయర్స్ సామాన్లు (కుర్చీలు, టేబుల్స్, వంటపాత్రలు) మొత్తం అమ్మబడును. పూర్తి వివరాలకు ఆసక్తిగల వారు సంప్రదించండి : తాడిపత్రి. 9885054098 [A-8443]

బైబిల్ సందేశం

■ మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన (యేసుక్రీస్తు) నమ్మదగిన వాడును, నీతి మంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును. యోహాను 1:9. బైబిల్ బ్రదర్ జాన్‌బాబు, 9912289290. [A-597597]

పిండిమిషన్లు అమ్మబడును

■ మా వద్ద గుజరాత్ పిండిమిషన్లు మెగా, చౌదరి, లినోవా, సబ్‌కో కంపెనీలకు సంబంధించిన పిండిమిషన్లు & 14'', 16'', 18'' రాళ్ళు లభించును. శ్రీ అన్నపూర్ణ ఏజెన్సీస్, Opp. పాత క్రిష్ణ టాకీస్, అనంతపురం. సెల్: 9849725822. [A-3297]

WANTED DEALERS


■ LUMO GLOBAL BEVERAGES కంపెనీ యొక్క మినరల్ వాటర్ బాటిల్స్ కొరకు జిల్లాలోని అన్ని మండలాలకు డీలర్స్ & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.సంప్ర: 8121162646/86 [C-617211]

GOLD FINANCE

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : సెల్: 8790783258. [A-8454]

■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

BUSINESS OFFER



■ నిరుద్యోగులకు శుభవార్త: మీరు ఇంటి వద్దనే ఉండి ప్రతి రోజు మైనపు వత్తులు తయారుచేసి మాకు ఇవ్వగలరు. ముడిసరుకు మా వద్ద లభించును. సంప్ర: A-1 క్యాండిల్స్, గుత్తి. సెల్: 9121347063. [A-8419]

■ విఘ్నేశ్వర పేపర్ ప్లేట్ మిషన్స్ తక్కువ రేటులో అమ్మకానికి కలవు. 5సం॥ల బైబ్యాక్ అగ్రిమెంట్ & మిషన్ వారంటి కలదు. రా మెటిరియల్ & ట్రాన్స్‌పోర్ట్ చార్జెస్ ఫ్రీ. Ph: 99858 52307 [G-597366]

■ మైనపువత్తులు తయారు చేసి రోజూ 2700/– సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం, కొంటాం. నో చార్జెస్. శ్రీనివాస కేండిల్స్ & డాల్స్. ఫోన్ : 73583 34171 / 99404 68903 [V- 596885]

■ తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియ ల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040–40021822. [H-618886]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ – ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి – 91339 44326 & 91339 39826. [R-170]


AYURVEDIC



అమూల్య కేరళ ఆయుర్వేదం

■ స్పైనల్ కేర్ స్పెషలిస్ట్ Dr. B.M. జేకబ్, BAMS (కేరళ) గారు ప్రతి నెల రెండవ ఆదివారం అమూల్య కేరళ ఆయుర్వేదం, అనంతపురం నందు విచ్చేస్తున్నారు. అపాయింట్‌మెంట్ కొరకు 08554–221110, 9440785957. [A-3011]

RHEUMATOLOGY



■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలిజిస్ట్–కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజి సెంటర్,Opp. SBH Bank,జయనగర్, తిరుపతి, 9391344644, 9704582045. [T-5599]



WANTED

■ లేడీస్ టైలర్లు కావలెను: ప్రముఖ గార్మెంట్స్ నందు పని చేయుటకు లేడీస్ టైలర్లు కావలెను. ప్రతి రోజూ రూ. 200/– Work గ్యారంటీగా ఇవ్వబడును. సెల్: 9440255546. [A-8411]

■ Hyd 5స్టార్ హోటల్స్‌లో 20మంది క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీ: 10వేలు, రూం+మీల్స్ బస్ పాస్ ఫ్రీ. Age: 18-25, సంప్ర: 6-279, సాయి క్రిష్ణా గ్రూప్. J.Hills, Hyd. 7032521758, 9553205592. [H-595541]

■ హైదరాబాద్‌లోని ప్రేరణ ఓల్డేజ్‌హోం నందు నర్సులు,అయాలు,అటెండర్లు కావలెను.వ యస్సు: 20–45 సం॥, వసతి+ భోజనం + నెలకు 9 వేల పైన. 9848432559/7658930880 [H-693261]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040–66207272 [H-693227]

■ పెద్దవారికి సేవ చేయుటకు యువతి యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం+వసతి. సంప్ర: H.No: 30-642/4/1A, ECIL, HYD. 9502192727 / 9000165899 [HA-16005]

■ కర్ణాటక (కొప్పాల్)లో గల మా కన్స్‌ట్రక్షన్ కంపెనీలో సూపర్ వైజర్స్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం: 10,000–12,000 & ఉచిత వసతి కలదు. 9966771677/ 9701238229 [H-693773]

■ జిల్లా అంతటికి 1 డీలర్ మరియు మండలాల వారిగా ఏజెంట్లు కావలెను. మంచి ఆదాయం మహిళలు 10–డిగ్రీ, Office, రూం వున్నవారు సంప్ర: 9247159687. [T-2226]

■ ఉద్యోగాలు: Maximize సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 28 సం॥లోపు యువకులు కావలెను. Q: 10th, / Inter, P/F. ట్రైనింగ్‌లో 5-8 వేలు తర్వాత 18 వేలు సంపాదించే అవకాశం. నోఫీజు, ఫ్రీ రూం. 8618518860. [A-8424]

■ గ్రాడ్యుయేట్, చక్కని చేతివ్రాత కలిగిన స్త్రీ అభ్యర్థి ఆఫీస్ అసిస్టెంట్‌గా ఫుల్‌టైమ్, పార్ట్ టైమ్‌గా గాని కావలెను. అనంతపురం టౌన్ సెల్ : 7032570886. [A-3296]

■ జాబ్స్: BBMC బ్రాంచీలలో ట్రైనీ మేనేజర్‌గా పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన Age: 26 సం॥ యువతి యువకులు కావలెను. నోఫీజు ✆ 9177342337 [T-5113]

■ ఇంటి వద్దే ఉంటూ హ్యాండ్‌వ్రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను.మీ పూర్తి అడ్రసు SMS చేయండి సంప్ర: 8297057216 [C-617224]

■ MNC లో పనిచేయుటకు BPO (Voice/ Non Voice) Tech Support Executives కావలెను. ట్రైనింగ్ ఇచ్చి Join చేయించబడను. S:15K-25K, 91824 97779, 7997604165. [T-2211]

■ **TVS Finance** New/Used Cars, Wanted Executives in Ananthpur & Kurnool Contact: 9885404222 [T-2201]

■ MMC కంపెనీ రాయలసీమలో కొత్తగా ప్రారంభించే బ్రాంచ్‌లో 10–డిగ్రీ P/F, A:18-26, సం॥ యువతీ యువకులకు జాబ్స్ కలవు. Income: 7000-15000/- నో ఫీజు, రూం ఫ్రీ. ✆ 8179527377 [T-5114]

■ డోన్ KVS హాస్పిటల్ నందు పని చేయుటకు డ్యూటీ డాక్టర్స్ – 1, MBBS / BHMS, ల్యాబ్ టెక్నీషియన్ – 2, ANM / GNM Sisters - 3 కావలెను. డాక్టర్ సెల్: 95331 19937, 99663 76749. [L-598204]

■ ATP నందు జాబ్ చేయుటకు టెలికాలర్స్, డేటాఎంట్రీ ఆపరేటర్స్, ట్యాలీ అకౌంటెంట్స్, టీచింగ్ ఫ్యాకల్టీ (M/F), వార్డెన్స్, ట్యూటర్స్, సేల్స్ పర్సన్స్, ఆఫీస్ బాయ్స్, ఆయాలు, రిసెప్షనిస్ట్, ANM / GNM వెంటనే కావలెను. 8297196353, 8297269022. [A-3289]

■ R.C. వెట్‌ఫార్మా మందులు (ఆవులకు, గొర్రెలకు) మందులు సేల్స్ చేయుటకు యువకులు కావలెను. వెటర్నరీలో అనుభవం కలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం మరియు కమీషన్ ఇవ్వబడును. సంప్ర॥ నల్లపరెడ్డి కాంప్లెక్స్ వెనుక, బాలామణి నిలయం, అనంతపురము. సెల్ : 9440063685, 9032220026 [A-2559]

■ **Wanted Lady Office Staff** with Internet Knowledge, English and Hindi Language, Accountant with Tally are invited to attend personal Interview with prior appointment. Cont : Mudar : 9393710640 [A-8444]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అగ్గితో జాగ్రత్త



మంటలు ఆర్పడంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు



మాట్లాడుతున్న స్టేషన్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య

అనంతపురం సెంట్రల్(అనంతపురం): అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనంతపురం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య సూచించారు. శనివారం స్థానిక జేసీ నగర్‌లోని భాష్యం స్కూల్‌లో అగ్ని ప్రమాదాల పై జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటి నుంచి సురక్షితంగా బయటపడటం ఎలా అనే అంశం పై విద్యార్థులకు డెమో కార్యక్రమాలు ద్వారా అవగాహన కల్పించారు. వంట గ్యాస్ వాడకంపై జాగ్రత్తలు అవసరమని చెప్పారు. ఇంట్లో గ్యాస్ లీకేజీ వాసన వస్తే ముందుగా కిటికీలు, తలుపులను తెరవాలన్నారు. మంటలు చెలరేగినప్పుడు వెంటనే అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేయాలని సూచించారు. అంతేకాక ఇంట్లో జరిగే అగ్ని ప్రమాదాలపై తల్లిదండ్రులకు ఈ విషయాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పూడికతీత పనులకు మోక్షం



పూడికతీత పనులను పరిశీలిస్తున్న కమిషనర్ పీవీవీఎస్.మూర్తి

అనంతపురం న్యూసిటీ(అనంతపురం): పదేళ్లుగా పేరుకుపోయిన పూడికను శనివారం కార్మికులు తీశారు. శనివారం కమిషనర్ పీవీవీఎస్ మూర్తి నగరపాలక సంస్థ, గ్రంథాలయ సంస్థ, ఎస్.ఎల్.వీ కాంప్లెక్స్, ఎల్‌కేవీ ముందున్న కాలువలను శుభ్రం చేయించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేంద్రను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కార్మికులు దుకాణాల ముందున్న సిమెంట్ దిమ్మెలను తొలగించి, పూడికతీత మొదలు పెట్టారు. పదేళ్ల పాటు ఈ ప్రాంతాల్లో పూడికను తీయలేదని అక్కడి దుకాణాల నిర్వాహకులే చెబుతుండడం గమనార్హం. ప్రస్తుత వర్షాకాలంలో మురుగునీటితో నగర ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు చేపట్టినట్లు కమిషనర్ పీవీవీఎస్ మూర్తి తెలిపారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన



మాట్లాడుతున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య

జేఎన్‌టీయూ(అనంతపురం): రైపర్(రాఘవేంద్ర ఫార్మాస్యూటికల్స్ కళాశాల)లో శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. జీవీకే బయో సైన్సెస్ కంపెనీ ఈ ఇంటర్వ్యూలను చేపట్టింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఫార్మసీ విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన 22 మంది విద్యార్థులకు జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. పద్మనాభరెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కే.సోమశేఖర్‌రెడ్డి, జీవీకే బయో సైన్సెస్ కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ ఎస్. వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

రాప్తాడు(కనగానపల్లి): ప్రైవేట్, కార్పొరేట్ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వంపై పోరాటాలు సాగించాలని విద్యార్థి సంఘాలకు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరుతల మల్లికార్జున పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రం రాప్తాడులో శనివారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. స్థానిక కేజీబీవీ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడారు.

ఆసక్తికరంగా ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నీ



ఎర్రిస్వామి



అలీ

అనంతపురం న్యూసిటీ(అనంతపురం): స్థానిక నీలం సంజీవరెడ్డి స్టేడియంలో జరుగుతున్న ఫాదర్ ఫెర్రర్ జిల్లా స్థాయి ఎంప్లాయీస్ క్రికెట్ టోర్నీ పోటీలు శనివారం ఆసక్తికరంగా సాగాయి. టీచర్స్ లెవెన్, బ్యాంకింగ్ ఆఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ ప్రత్యర్థి జట్లపై విజయాన్ని సాధించాయి. మ్యాచ్‌లను అనంతపురం నగర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి విజయరాజు, సహాయ కార్యదర్శి నాగేంద్రరెడ్డి పర్యవేక్షించారు.

మ్యాచ్‌ల వివరాలు

తొలుత బ్యాటింగ్ చేసిన టీచర్స్ లెవెన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 158 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ట్రెజరర్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 132 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. టీచర్స్ బౌలర్లలో అలీ 3, రాజశేఖర్ 2 వికెట్లు తీసుకున్నారు. ఎస్కేయూ యూనివర్శిటీ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో బ్యాంకింగ్ ఆఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ జట్టు 76 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బ్యాంకింగ్ ఆఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ జట్టు 15 ఓవర్లలో 157 పరుగులు చేసింది. అనంతరం 158 పరుగుల లక్ష్యఛేదనలో బరిలో దిగిన ఎస్కేయూ జట్టు కేవలం 81 పరుగులకే ఆలౌటైంది. జట్టులో ఎర్రిస్వామి 72 పరుగులు చేశాడు.

వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన విద్యార్థులు

అనంతపురం రూరల్:

మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న ఆదరణ వ్యవసాయ క్షేత్రాన్ని అనంతపురంలోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు శనివారం సందర్శించారు. పాఠ్యాంశాలలోని విషయాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించేందుకు విద్యార్థులను ఇక్కడికు తీసుకు వస్తున్నట్లు ఆ పాఠశాల డీన్ నరసింహరావు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలోని పండ్లు, పూల మొక్కలతో పాటు అక్కడున్న మేలు జాతి పశువులను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎరా పాఠశాలల రీజనల్ ఇన్‌చార్జ్ విశ్వనాథరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వ్యవసాయ క్షేత్రంలో మొక్కలను పరిశీలిస్తున్న విద్యార్థులు

ఎస్ఈగా బాధ్యతల స్వీకరణ



నాగమోహన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఇంజినీరింగ్ అధికారులు

అనంతపురం న్యూసిటీ(అనంతపురం): నగరపాలక సంస్థ ఎస్ఈ (ఎఫ్ఏసీ)గా నాగమోహన్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. శనివారం నగరపాలక సంస్థలో కమిషనర్ పీవీవీఎస్ మూర్తి వద్ద ఆయన రిపోర్టు చేసుకున్నారు. ప్రస్తుతం నాగమోహన్ ధర్మవరం మునిసిపాలిటీలో ఈఈగా ఉన్న విషయం విదితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎస్ఈకు ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నేతలు పుష్పగుచ్ఛాలందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఈఈ రామ్మోహన్ రెడ్డి, డీఈలు కిష్టప్ప, నరసింహం, ఏఈలు సుభాష్ చంద్రబోస్, మహదేవప్రసాద్, హేమచంద్ర, కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోగటం వేణుగోపాల్‌రెడ్డి, రత్నమయ్య, సభ్యులు కృష్ణమూర్తి, నెట్టెం బాలకృష్ణ తదితరులున్నారు.

రెచ్చిపోయిన దొంగలు

- తాళాలు పగలగొట్టి 20 తులాల బంగారు అపహరణ

అనంతపురం సెంట్రల్(అనంతపురం): నగరంలో దొంగలు రెచ్చిపోయారు. ఓ వృద్ధురాలి ఇంట్లో దొంగలు పడి 20 తులాల బంగారు నగలను అపహరించుకుపోయారు. శనివారం ఉదయం ఈ ఘటన వెలుగు చూసింది. మల్లేశ్వర రోడ్డులో హనుమంతమ్మ అనే వృద్ధురాలు ఒంటరిగా జీవిస్తోంది. భర్త గోవిందరాజులు నాయుడు కొన్నేళ్ల క్రితమే మృతి చెందాడు. వీరికి నలుగురు కూతుళ్లు, ఒక కుమారుడు సంతానం. కుమారుడు మూడేళ్ల క్రితం చనిపోయాడు. కూతుళ్లందరికీ వివాహమై వెళ్లిపోయారు. ఇంట్లో హనుమంతమ్మ ఒక్కరే ఉంటున్నారు. శుక్రవారం కళ్యాణదుర్గం రోడ్డులో నివాసముంటున్న కూతురు ఇంటికి ఆమె వెళ్లారు. ఇంటికి తాళం వేసిన విషయాన్ని గమనించి దొంగలు చొరబడ్డారు. తాళాలు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలోని 20 తులాల బంగారు నగలను దొంగిలించారు. ఉదయాన్నే ఇంటికి వచ్చిన హనుమంతమ్మ చోరీ జరిగిందన్న విషయాన్ని గుర్తించి బంధువులకు సమాచారం అందించింది. సీసీఎస్ డీఎస్పీ నాగసుబ్బన్న, టూటౌన్ ఎస్ఐ యల్లమరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి వేలిముద్రలు సేకరించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్

అనంతపురం

ఎస్వీసినిమాక్స్	జయ జానకీ నాయక
గౌరి	ఫిదా
నీలిమ	రారండోయ్ వేడుక చూద్దాం
త్రివేణి	జయ జానకీ నాయక
తరంగిణి	నక్షత్రం
తేజస్విని	టాయిలెట్ (హిందీ)
శాంతి	లై
సుధ	నేనే రాజు నేనే మంత్రి
గాయత్రి	నేనే రాజు నేనే మంత్రి
గంగ	లై
గౌతమి	గౌతమ్‌నంద



సాక్షి
అనంతపురం | ఆదివారం | ఆగస్టు | 13 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Material, Solved Papers & Online Tests
→ Second Phase Web Counseling for MBBS/BDS Courses at KNRUHS
→ UIIC Assistants Notification Details, Material, & Online Tests

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1 రక్త సంబంధం లేదా వారసత్వం ద్వారా పౌరసత్వాన్ని పొందడాన్ని ఏమంటారు?
1) జస్‌సోలి 2) జస్ సాంగ్వునిస్
3) హెరిడిటరీ 4) హెరిటోజెనిస్

2 భారత రాజ్యాంగంలో ఓట్-ఆన్-అకౌంట్ గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 112 2) 113 3) 116 4) 117

3 అవిశ్వాస తీర్మానంపై సభ్యులు వేసే ఓటును ఏమంటారు?
1) కాన్ఫిడెన్స్ ఓటు 2) సపోర్టింగ్ ఓటు
3) బిలీవబుల్ ఓటు 4) ట్రస్ట్ ఓటు

4 'పార్లమెంట్ 'రిసెస్'లో ఉంది' అంటే..?
1) పార్లమెంట్ సమావేశంలో ఉంది
2) పార్లమెంట్ సమావేశంలో లేదు
3) లోక్‌సభ ఎన్నికల సందర్భం
4) లోక్‌సభ రద్దయి ఉండటం

5 దేని గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'సెఫాలజీ' అంటారు?
1) ఎన్నికలు
2) నేరమయ రాజకీయాలు
3) రాజకీయాలు 4) రాజకీయ పార్టీలు

6 ఏదైనా అంశంపై శాసనం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరడం అనేది ఏ విధానానికి సంబంధించింది?
1) కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానం
2) నియంతృత్వ ప్రభుత్వ విధానం
3) రాచరిక ప్రభుత్వ విధానం
4) ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానం

7 'స్నాప్ పోల్' అనేది ఏ తరహా ఎన్నిక?
1) సాధారణ ఎన్నిక 2) ఉప ఎన్నిక
3) మధ్యంతర ఎన్నిక 4) పైవేవీకావు

8 రాజకీయ పార్టీలు జారీ.చేసే 'విప్' స్వభావం ఎలాంటిది?
1) ఆజ్ఞాపరమైంది 2) విన్నపం లాంటిది
3) మర్యాద పూరితమైంది
4) తిరస్కరణపరమైంది

9 ప్రతిపక్షాలు 'టోకెన్ కోత' పేరుతో కోత తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్‌లో ఎంత తగ్గించాలని కోరవచ్చు?
1) రూ. 1 2) రూ. 100
3) ప్రతిపక్ష పార్టీ నిర్ణయించిన మొత్తం
4) అధికార పార్టీ నిర్ణయించిన మొత్తం

10 యుద్ధం లాంటి అత్యవసర సందర్భంలో ప్రభుత్వానికి అవసరమైన ఖర్చుకు పార్లమెంట్ నామమాత్రపు అనుమతితో చేసే వ్యయాన్ని ఏమంటారు?
1) ఓట్-ఆన్- క్రెడిట్
2) ఓట్-ఆన్-అడ్వాన్స్
3) ఓట్-ఆన్-ఎమర్జెన్సీ
4) ఓట్-ఆన్-ప్రివెన్షన్

11 'మెయిడ్ ఇన్ స్పీచ్' అంటే..?
1) సుదీర్ఘంగా ప్రసంగించడం
2) ప్రజా ప్రతినిధి పదవీకాలంలో ఒకే ఒకసారి ప్రసంగించడం
3) తొలిసారి ఎన్నికైన వ్యక్తి మొదటిసారి చట్ట సభల్లో ప్రసంగించడం
4) పూర్తి సాక్ష్యాలు చూపుతూ ప్రసంగించడం

12 ప్రశ్నోత్తరాల (క్వశ్చన్ అవర్) సమయంలో సభ్యులు అడిగే ప్రశ్నలు ఎన్ని రకాలు?
1) 2 2) 3 3) 4 4) 5

13 పార్లమెంట్ సమావేశాల్లో మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే 'శూన్య సమయం' అనేది?
1) రాజ్యాంగం ప్రకారం అవతరించింది
2) పార్లమెంట్ రూల్స్ ప్రొసిజర్ ప్రకారం అవతరించింది
3) శాసనం ప్రకారం అవతరించింది
4) పార్లమెంట్ స్వతహాగా ప్రారంభించింది

14 కింది వాటిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి 50 మంది సభ్యుల మద్దతు అవసరం లేనిది ఏది?
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అవిశ్వాస తీర్మానం
4) ప్రభుత్వంపై ప్రవేశపెట్టే అభిశంసన తీర్మానం

15 'బఫర్ స్టేట్' అంటే..?
1) యుద్ధాన్ని కోరుకునే దేశం
2) శాంతిని కోరుకునే దేశం
3) రెండు పెద్ద దేశాల మధ్య ఉన్న చిన్న తటస్థ దేశం
4) అస్థిర ప్రభుత్వం ఉన్న దేశం

16 రాష్ట్రపతికి 'పార్డన్' అధికారాన్ని కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 71 2) 72 3) 171 4) 172

17 ఫ్రెంచ్ భాషా పదం 'లేజా ఫేర్' అంటే?
1) ఎక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
2) తక్కువ జోక్యం చేసుకునే ప్రభుత్వం
3) ప్రభుత్వం లేని దేశం
4) జాతీయ ప్రభుత్వం ఉన్న దేశం

18 'ఒక వ్యక్తిని తనకు తాను వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పాలని బలవంతం చేయరాదు' అనేది..?
1) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
2) డ్యూ ప్రొసెస్ ఆఫ్ లా
3) డబుల్ జియోపార్డీ
4) ఎక్స్ పోస్ట్ ఫాక్టో లా

19 దక్షిణాఫ్రికాలో నల్ల జాతి వారి పట్ల శ్వేత జాతీయులు ఆధిపత్యం చలాయించడాన్ని ఏమంటారు?
1) డెమోగాగ్ 2) జెనోసైడ్
3) అసీలమ్ 4) అపార్థీడ్

20 'అసైలమ్' అంటే..?
1) రాజకీయ బహిష్కరణ
2) దేశ బహిష్కరణ
3) రాజకీయ ఆశ్రయం
4) దేశద్రోహ నేరం

21 ఒకే నేరానికి రెండుసార్లు శిక్షించరాదని ఆర్టికల్ - పేర్కొంటోంది. రాజ్యాంగ పరిభాషలో దీన్ని ఏమంటారు?
1) డబుల్ పనిష్మెంట్
2) డబుల్ జియోపార్డీ
3) డబుల్ జడ్జిమెంట్
4) డబుల్ జస్‌సోలి

22 ద్విసభా విధానం అమల్లో ఉన్న దేశాల్లో బిల్లుల రూపకల్పనలో ఒక సభ పొరపాటును మరో సభ సరిదిద్దటాన్ని ఏమంటారు?
1) కరెక్షన్ ఆఫ్ ది చాంబర్
2) కరెక్షన్ ఆఫ్ ది పారడాక్స్
3) కరెక్షన్ ఆఫ్ ది లాస్
4) కరెక్షన్ ఆఫ్ ది యాక్ట్

23 లోక్‌సభ సమావేశాన్ని స్పీకర్ 'అడ్జర్న్' చేయడం అంటే?
1) తాత్కాలిక వాయిదా
2) నిరవధిక వాయిదా
3) దీర్ఘకాలిక వాయిదా
4) సభకు అధ్యక్షత వహించడం

24 విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విషయంలో పాటించే 'క్రిమిలేయర్' అంటే?
1) బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
2) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా ఉన్నతులు
3) బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు
4) ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో ఆర్థికంగా వెనకబడినవారు

25 ప్రజా ప్రభుత్వాన్ని కూలదోసి, మిలిటరీ అధికారాన్ని చేజిక్కుంచుకుని పరిపాలించే ప్రభుత్వాన్ని ఏమంటారు?
1) మార్షల్ గవర్నమెంట్
2) ఆలిగార్కి 3) మోనార్కి
4) జుంటా ప్రభుత్వం

26 అరిస్టాటిల్ పేర్కొన్న 'కులీన ప్రభుత్వం' ( ) అంటే..?
1) మేధావుల ప్రభుత్వం
2) సైనిక ప్రభుత్వం
3) అజ్ఞానుల ప్రభుత్వం
4) ప్రజా ప్రభుత్వం

27 ముఖ్యమైన నాయకులు రహస్యంగా నిర్వహించే సమావేశాన్ని ఏమంటారు?
1) సపరేట్ సమ్మిట్ 2) కాన్‌క్లేవ్
3) హైలెవల్ సమ్మిట్ 4) జుంటా సమ్మిట్

28 భారత పార్లమెంటరీ విధానంలో 'సమాంతర ప్రభుత్వం' అని దేన్ని అంటారు?
1) హై కమాండ్
2) ఇన్నర్ కేబినెట్ 3) కిచెన్ కేబినెట్
4) ప్రధానమంత్రి ఆఫీస్ (పీఎంవో)

29 ప్రాథమిక చట్టాల్లోని అంశాలను మార్చడానికి లేదా నూతన అంశాలను చేర్చడానికి రూపొందించే నూతన చట్టాన్ని ఏమంటారు?
1) హెన్రీ -XIII క్లాస్
2) హెన్రీ -XIV క్లాస్
3) హెన్రీ -XX క్లాస్
4) హెన్రీ -XVI క్లాస్

30 రాష్ట్రపతి అధికారమైన 'సమన్' అంటే?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
3) పార్లమెంట్‌ను సమావేశపరచడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగించడం

31 'మూడో ప్రపంచ దేశాలు' అంటే?
1) అభివృద్ధి చెందిన దేశాలు
2) అభివృద్ధి చెందుతున్న దేశాలు
3) ఆసియా ఖండ దేశాలు
4) ఆఫ్రికా ఖండ దేశాలు

32 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' అనే పదాన్ని సుప్రీంకోర్టు తొలిసారిగా ఎప్పుడు ఉపయోగించింది?
1) 1967 2) 1969
3) 1971 4) 1973

33 రాజ్యాంగం లేదా చట్టం ప్రకారం అధికారాన్ని కలిగి ఉండటాన్ని ఏమంటారు?
1) డి ఫాక్టో 2) డి జ్యూర్
3) నామినల్ పవర్ 4) లీగల్ పవర్

34 ఆర్టికల్ - 123 ప్రకారం రాష్ట్రపతి జారీ చేసిన 'ఆర్డినెన్స్' అనేది..
1) శాసన నిర్మాణశాఖ శాసనం
2) కార్యనిర్వాహక శాఖ శాసనం
3) న్యాయశాఖ శాసనం
4) పైవన్నీ

35 న్యాయస్థానాలు తమకు తామే జోక్యం చేసుకుని ఒక అంశాన్ని స్వీకరించి తీర్పు ఇవ్వడాన్ని ఏమని పిలుస్తారు?
1) సుమోటో 2) లోకస్ స్టాండీ
3) సెల్ఫ్ ఇంక్రిమినేషన్
4) ఆల్ట్రా వైరస్

36 'చట్టం నిర్ధారించిన పద్ధతి' (ప్రొసిజర్ ఎస్టాబ్లిష్డ్ బై లా)ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) ఇంగ్లండ్
3) ఫ్రాన్స్ 4) జపాన్

37 శిక్ష అనుభవిస్తున్న ఖైదీని కొన్ని ప్రత్యేక సందర్భాల్లో కొన్ని షరతులతో తాత్కాలికంగా విడుదల చేయడాన్ని ఏమంటారు?
1) గ్యాలప్ 2) బెయిల్
3) పెరోల్ 4) కండీషనింగ్

38 ఎన్నికల ముందు అధికారంలో ఉన్న పార్టీ వియోజక వర్గాలను తమకు అనుకూలంగా పునర్విభజించుకోవడాన్ని ఏమంటారు?
1) ఫిలిబస్టర్ 2) గెర్రిమాండరింగ్
3) స్పాయిల్ విధానం
4) నాన్-డీలిమిటేషన్

39 పార్టీ ఫిరాయింపులకు సంబంధించి 'ఫ్లోర్ క్రాసింగ్' అంటే?
1) ప్రతిపక్ష పార్టీ నుంచి అధికార పార్టీకి ఫిరాయించడం
2) అధికార పార్టీ నుంచి ప్రతిపక్ష పార్టీకి ఫిరాయించడం
3) మూకుమ్మడిగా పార్టీ ఫిరాయించడం
4) పార్టీని విడిచి నూతన పార్టీని స్థాపించడం

40 'ఫిలిబస్టర్' అంటే?
1) చట్ట సభల నియమాలను ఉల్లంఘించడం
2) సభా కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం
3) చట్ట సభల్లో సుదీర్ఘంగా ప్రసంగించడం
4) సభ నుంచి వాకౌట్ చేయడం

41 పార్లమెంట్ సమావేశాల కాలం తక్కువగా ఉండి, ఆమోదించాల్సిన బిల్లులు ఎక్కువగా ఉన్నప్పుడు ఎలాంటి చర్చ లేకుండా మూకుమ్మడిగా ఆమోదించడాన్ని ఏమంటారు?
1) రాటిఫికేషన్ 2) గిలిటనింగ్
3) రెడీటన్ 4) యాక్సెప్టెన్సీ

42 'కొన్ని కేసుల్లో న్యాయస్థానాలు పూర్తిగా విచారించి, తీర్పు ఇచ్చిన తర్వాత మళ్లీ పునర్విచారణ చేయకూడదు' అనే భావన?
1) క్యురెటివ్ 2) రెస్ జ్యుడికేటా
3) ప్రివెంటివ్‌నెస్ 4) క్లోజర్

43 'అమికస్ క్యూరీ' అంటే?
1) పిటిషన్ వేసినవారు
2) సాక్ష్యం చెప్పిన వారు
3) కోర్టు సహాయకుడు
4) నేరం మోపబడిన వారు

44 'కమ్యూనిస్ట్ దేశాలకు, ప్రజాస్వామ్య దేశాలకు మధ్య ఇనుప తెర ( ) ఉంది' అని ఎవరు వ్యాఖ్యానించారు?
1) రూజ్‌వెల్ట్ 2) ఉడ్రోవిల్సన్
3) లెనిన్ 4) విన్‌స్టన్ చర్చిల్

45 'ప్రాథమిక హక్కులను ప్రభుత్వం అమలు చేయాలి, పౌరుడు అనుభవించాలి. దీని నుంచి ఎవరికీ మినహాయింపు లేదు' అనే భావనను ఏమంటారు?
1) డాక్ట్రిన్ ఆఫ్ వేవర్
2) డాక్ట్రిన్ ఆఫ్ ఎక్లిప్స్
3) డాక్ట్రిన్ ఆఫ్ సెవరబిలిటీ
4) డాక్ట్రిన్ ఆఫ్ ప్రాస్పెక్టివ్ లా

46 అమెరికాలో అమల్లో ఉన్న 'డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా' అనే పదాన్ని భారత సుప్రీంకోర్టు తొలిసారి ఏ కేసులో ఉపయోగించింది?
1) కేశవానంద భారతీ కేసు (1973)
2) గోలక్‌నాథ్ కేసు (1967)
3) మినర్వా మిల్స్ కేసు (1980)
4) మేనకా గాంధీ కేసు (1978)

47 'రాజ్యాంగబద్ధతావాదా'నికి ( ) సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది ప్రభుత్వానికి అధికారం కల్పిస్తుంది
2) నియంత్రణలు విధిస్తుంది
3) పరిపాలన మార్గదర్శకాలను తెలుపుతుంది
4) పైవన్నీ సరైవనే

48 'పునరాయనం' (రీకాల్) అంటే?
1) సమావేశాలను ఆహ్వానించడం
2) చట్ట సభలను పునరుద్ధరించడం
3) ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించడం
4) ఎన్నికైన ప్రతినిధిని వెనక్కి పిలవడం

49 'మేం ఆజ్ఞాపిస్తున్నాం' అనేది ఏ రిట్‌కు సరైన అర్థ వివరణ?
1) మాండమస్ 2) కో-వారెంటో
3) ప్రొహిబిషన్ 4) సెర్షియోరరీ

50 'బై క్యామరల్ లెజిస్లేచర్' అంటే?
1) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు చట్ట సభలు ఉండటం
2) కేంద్రం, రాష్ట్రాల్లో వేర్వేరు ప్రభుత్వాలు ఉండటం
3) కేంద్ర శాసన నిర్మాణ శాఖలో రెండు సభలు ఉండటం
4) కేంద్రంలో ఒకే పార్టీ రెండుసార్లు అధికారాన్ని చేపట్టడం

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 2	5) 1
6) 4	7) 3	8) 1	9) 2	10) 1
11) 3	12) 2	13) 4	14) 2	15) 3
16) 2	17) 2	18) 1	19) 4	20) 3
21) 2	22) 2	23) 1	24) 1	25) 4
26) 1	27) 2	28) 4	29) 1	30) 3
31) 2	32) 4	33) 2	34) 2	35) 1
36) 4	37) 3	38) 2	39) 1	40) 3
41) 2	42) 2	43) 3	44) 4	45) 1
46) 4	47) 4	48) 4	49) 1	50) 3

2017 ICC Women's World Cup Winner?


N. Vijayender Reddy
Subject expert
Hyderabad

GENERAL AWARENESS

1. Who will become the first female President of the Supreme Court of the United Kingdom on October 2, 2017?
1) Nicola Blackwood
2) Jill Black 3) Brenda Hale
4) Amber Rudd
5) Luciana Berger

2. Which country won the women's cricket world cup in July 2017?
1) Australia 2) England
3) India 4) South Africa
5) New Zealand

3. The United Nations General Assembly created which of the following days as International Day for 'Micro, Small and Medium Enterprises'?
1) April 27 2) May 27
3) June 27 4) July 27
5) August 27

4. Dorgria Kondh tribe is in the news recently. These people live in:
1) Rajasthan 2) Jharkhand
3) Chhattisgarh
4) Odisha 5) West Bengal

5. Which of the following airports is renamed after Pandit Deen Dayal Upadhyaya?
1) Bhopal 2) Gandhinagar
3) Lucknow 4) Ranchi
5) Agra

6. Which of the following companies has acquired eBay India?
1) Amazon 2) Future Group
3) Flipkart 4) Abof
5) Alibaba

7. Park street was renamed Sheikh Mujibur Rahaman Road in April 2017. It is in:
1) Kolkata 2) New Delhi
3) Chennai 4) Mumbai
5) Ranchi

8. Which of the following became the first country in the world to ban metals mining recently?
1) Cuba 2) Honduras
3) Bahamas 4) El Salvador
5) Venezuela

9. The G7 Foreign Ministries Meeting was held in April 2017 in Lucca, a city in:
1) USA 2) Germany
3) Italy 4) France
5) Canada

10. Who is the author of the book "The Flaming Tresses of Draupadi" ?
1) Pratibha Ray
2) Pranab Mukharjee
3) P. Chidambaram
4) M. Veerappa Moily
5) None of these

11. Deoghar airport will be expanded into a world class airport. It is in:
1) Jharkhand 2) Chhattisgarh
3) Haryana
4) Madhya Pradesh
5) Rajasthan

12. Which is the first tiger reserve in India to officially introduce a Mascot?
1) Jim Corbett 2) Kanha
3) Sariska 4) Ranthambore
5) Bandipur

13. The fifth hub of the National Security Guard (NSG) was operationalised recently in the state of:
1) Tamil Nadu 2) Assam
3) Gujarat 4) Karnataka
5) Kerala

14. India-Mongolia military training exercise was held in April 2017 in Mizoram. It is called:
1) Lamitye 2) Ekuverin
3) Maitri
4) Nomadic Elephant
5) Prabal Dostyk

15. Which state government has launched "Operation Durga" to ensure safety of women?
1) Haryana 2) West Bengal
3) Uttar Pradesh
4) Rajasthan 5) Gujarat

16. Which Bollywood actor has launched "Bharat Ke Veer" a web portal and mobile application?
1) Anupam Kher
2) Ajay Devgan
3) Shah Rukh Khan
4) Akshay Kumar
5) Amitabh Bachchan

17. The biennial Thakurani Jatra fesitval of Berhampur was held recently in:
1) Jharkhand 2) Bihar
3) Odisha 4) Uttar Pradesh
5) Punjab

18. What is the minimum capital required for the Wholesale and Long Term Finance (WLTF) banks?
1) Rs. 100 Cr. 2) Rs. 200 Cr.
3) Rs. 500 Cr. 4) Rs. 1000 Cr.
5) Rs. 2000 Cr.

19. The Banks Board Bureau (BBB) has drawn up an elaborate Governance, Reward and Accountability Framework (GRAF) for:
1) Payments Banks
2) Small Finance Banks
3) Public Sector Banks
4) Private Sector Banks
5) None of these

20. Which State has initiated "Tare Zameen Par" Program to enlighten children in naxal-affected areas?
1) Chhattisgarh 2) Jharkhand
3) Madhya Pradesh
4) Bihar 5) Odisha



BANK
POs, Clerks
&
Groups
Special

21. The Regeneron Science Talent Search Competition is also known as?
1) Green Nobel Prize
2) Science Nobel Prize
3) Alternative Nobel Prize
4) Junior Nobel Prize
5) Jewish Nobel Prize

22. Who is the author of the book "Mr and Mrs Jinnah"?
1) V.K. Cherian 2) Sheela Reddy
3) Douglas Murray
4) Harris Khalique
5) None of these

23. The Centre on Integrated Rural Development for Asia and the Pacific (CIRDAP) has its headquarters in:
1) Jakarta 2) Singapore
3) Dhaka 4) Tokyo
5) Beijing

24. Who took over as the Managing Director and Chief Executive Officer of engineering and construction giant Larsen and Toubro (L & T) on July 1, 2017?
1) Anil Singhvi
2) Subodh Bhargava
3) Bhavish Aggarwal
4) S.N. Subrahmanyan
5) None of these

25. Who has been appointed as Ambassador and Permanent Representative of India to the United Nations Offices in Geneva?
1) Navarang Saini
2) Ranjit Rae
3) Rajiv Kumar Chander
4) Manjeev Singh Puri
5) None of these

26. Cervantes Prize is awarded annually to honor the lifetime achievement of an outstanding writer in which of the following languages?
1) Portuguese 2) Russian
3) Spanish 4) Arabic
5) German

27. Girish Chandra Saxena passed away on April 14, 2017. He was former Governor of:
1) Assam
2) Jammu & Kashmir
3) Bihar 4) Odisha
5) West Bengal

28. The 24th BASIC Ministerial Meeting on Climate Change took place in which of the following cities in April 2017?
1) Shanghai 2) New Delhi
3) Mumbai 4) Beijing
5) Kolkata

29. Which of the following countries is not a member of BASIC?
1) Brazil 2) Australia
3) India 4) China
5) South Africa

30. The Footwear Design and Development Institute (FDDI) is headquartered in:
1) Mumbai 2) Patna
3) Noida 4) Chennai
5) Hyderabad

31. Nicos Anastasiades visited India in April 2017. He is the President of:
1) Cyprus 2) Greece
3) Lebanon 4) Malta
5) Israel

32. Yerevan is in the news recently. It is the capital of:
1) Belarus 2) Armenia
3) Ukraine 4) Georgia
5) Latvia

33. Who became the first Sri Lankan cricketer to be inducted into ICC's Hall of fame in June 2017?
1) Sanath Jayasuriya
2) Kumar Sangakkara
3) Muttiah Muralitharan
4) Mahela Jayawardene
5) Aravinda de Silva

34. Who won the Korchnoi Zurich chess challenge title in April 2017?
1) Viswanathan Anand
2) Magnus Carlsen
3) Vladimir Kramnik
4) Hikaru Nakamura
5) None of these

35. Nour El Sherbini successfully defended her world squash title in April 2017. She belongs to:
1) Iran 2) Turkey
3) Egypt 4) Indonesia
5) Brunei

36. Who is the author of the book "Fedegraphica: A Graphic Biography of the Genius of Roger Federer"?
1) Mark Hodgkinson
2) William Skidelsky
3) David Foster Wallace
4) Chris Bowers
5) Brad Gilbert

37. Who among the following has created an app named "100 MB"?
1) Sania Mirza
2) Sachin Tendulkar
3) P.V. Sindhu 4) P. Gopichand
5) Leander Paes

38. Who won his first ever Malaysia Open badminton title in April 2017?
1) Lin Dan 2) Lee Chong Wei
3) Chen Hung-ling
4) Kidambi Srikanth
5) None of these

39. Who won the Malaysia Open badminton women's single title in April 2017?
1) P.V. Sindhu
2) Carolina Marin
3) Tai Tzu Ying
4) Jinhua Tang
5) None of these

40. Who won the Formula One Chinese Grand Prix title in April 2017?
1) Lewis Hamilton
2) Sebastian Vettel
3) Max Verstappen
4) Daniel Ricciardo
5) Felipe Massa

KEY

1) 3	2) 2	3) 3	4) 4	5) 5
6) 3	7) 2	8) 4	9) 3	10) 4
11) 1	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 3	18) 4	19) 3	20) 2
21) 4	22) 2	23) 3	24) 4	25) 3
26) 3	27) 2	28) 4	29) 2	30) 3
31) 1	32) 2	33) 3	34) 4	35) 3
36) 1	37) 2	38) 1	39) 3	40) 1


ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి.





కనుక్కోండి

కుట్టును కంటిన్యూ చెయ్యడానికి 1, 2, 3, 4, 5, 6 లలో ఏ ఊలు ఉపయోగించాలో కనుక్కోండి.



ఔనా

ఆస్ట్రేలియాలో ప్రజలకన్నా కంగారూలే ఎక్కువగా ఉన్నాయి



నాన్నా చెప్పవా?

శిలాజాలు ఎలా రూపొందుతాయి?


డైనోసారస్‌లు, జడల ఏనుగులు వంటి పలు జీవులు ప్రస్తుతం మన భూమి మీద బతికిలేవు. అయినా సరే వాటి గురించి మనం తెలుసుకోగలగడానికి శిలాజాలే ప్రధాన కారణం. పురాతన కాలంలో బతికిన జంతువుల, చెట్ల అవశేషా



లను, వాటి తాలూకు ముద్రలను, గుర్తులను, జాడలను, ఇంకా వాటి గురించి, వాటి జీవన విధానం గురించి తెలిపే ఇతర ఆధారాలను శిలాజాలు అంటారు. భూమి మీద ప్రతి ఖండం లోనూ మనకు శిలాజాలు లభిస్తాయి. అవి కొన్ని కోట్ల సంవత్సరాల కిందట రూపొందినవి మొదలుకొని, కొన్నివేల సంవత్సరాల కిందట రూపొందినవిదాకా ఉండవచ్చు. ఇంకా తక్కువ వయసువీ ఉండవచ్చు. కొన్ని కొన్ని సందర్భాలలో కొన్నిజీవుల శరీరాలు గాని, వాటి శరీర భాగాలుగాని బురద, ఇసుక, మట్టి, జిగురు, మంచు వంటి పదార్థాలలో కూరుకుపోతాయి. కాలం గడిచేకొద్దీ ఆ జీవి శరీరంపై ఆ పదార్థం తాలూకు మరిన్ని పొరలు ఏర్పడతాయి. ఓ పక్క ఈ పొరలు గట్టిపడి శిలగా రూపొందుతూ ఉంటే, మరోపక్క లోపల కూరుకుపోయిన జీవి శరీరంలో ఎన్నో మార్పులుచేర్పులు వస్తాయి. వాటి ఎముకల లోపలిభాగంలో పదార్థాలు క్రమక్రమంగా కరిగిపోయి, వాటిస్థానంలో (నీటి ద్వారా) ఇతర ఖనిజాలు వచ్చి చేరుతుంటాయి. ఏమైతేనేం చివరికి అచ్చం అసలు జీవి ఆకృతినే పోలి ఉండే ఓ పదార్థంలాంటి నిర్మాణం రూపొందుతుంది. దీనినే మనం శిలాజం అంటున్నాం. ఇదిమాకారంలో మాత్ర జీవినే పోలి ఉన్నప్పటికీ రసాయనికంగా మాత్రం దాదాపుగా ఓ శిలలాగా ఉంటుంది. కొన్ని సందర్భాలలో జంతువుల పాదాలు, దంతాలు, గోళ్లు, వంటి వాటిముద్రలు కూడా శిలాజాలుగా రూపొందుతాయి. వీటిని అధ్యయనం చేయడం ద్వారా ఒకప్పుడు నివసించిన జీవుల గురించి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చు.

కింద ఉన్న మష్రూమ్ బొమ్మను చూసి, ఖాళీ గళ్లలో బొమ్మను అలాగే గీయండి.

కనుక్కోండి జవాబు: 3



గుర్తించండి


కింద ఉన్న బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

raft
palm
jewel
shovel
ginger
oyster
necklace
elephant




d	q	s	m	l	a	p	w	z
e	r	h	z	i	r	l	t	s
c	i	o	l	c	e	j	n	w
a	t	v	e	o	g	s	a	o
l	f	e	w	t	n	h	h	i
k	a	l	e	n	i	z	p	q
c	r	l	j	s	g	b	e	y
e	o	y	s	t	e	r	l	z
n	f	p	e	c	n	f	e	c

ఏవి ఎన్ని? – లెక్కించండి



మీకు తెలుసా?


1867లో రష్యా నుంచి అలస్కాను అమెరికా 7.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేసింది



అమెరికాలో పొగతాగే వారికన్నా వారిపక్కనున్న కారణంగా ఏటా మరణిస్తున్నవారి సంఖ్య 50,000



చుక్కలు కలపండి.. రంగులు వేయండి



పావగడలో పోటెత్తిన భక్తులు



శనీశ్వరుని దర్శనానికి క్యూలో వెళ్తున్న భక్తులు

పావగడ: శ్రావణ మాసం సందర్భంగా స్థానిక శనీశ్వరాలయంలో తృతీయ శ్రావణ శనివారోత్సవం శనివారం అపురూపంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దర్శనం కోసం ఏర్పాటు చేసిన 3 క్యూ లైన్లలో భక్తులు శుక్రవారం రాత్రి నుంచే బారులు తీరారు. ఉదయం 4 గంటలకే పూజలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా సమీపంలోని శీతలాంబదేవి, కోటె ఆంజనేయ స్వామి, ప్రసన్నాంజనేయస్వామి వారికి భక్తులు పూజలు చేశారు. దీక్షా మండపంలో భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా అన్నదానం చేశారు.

ఘనంగా శ్రావణమాస పూజలు

అనంతపురం కల్చరల్:

శ్రావణ శనివారం సందర్భంగా నగరంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. అశోక్‌నగర్‌లోని హరిహరఆలయం, ఆర్‌ఎఫ్ రోడ్డులోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయం, రాంనగర్, హౌసింగ్ బోర్డు వేంకటేశ్వర ఆలయాల్లో పెద్ద ఎత్తున మహిళలు ఏడు శనివారాల వ్రతాన్ని ఆచరించారు. ఆలయాల్లో స్వామివారికి తోమాలసేవ, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. రామ్‌నగర్‌లోని కోదండరామాలయం, మారుతీనగర్ వరదాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ శనివార పూజలు జరిగాయి.



మంత్రాలు జపిస్తున్న వేదపండితులు



పూజలు చేస్తున్న భక్తులు

నృసింహాలయంలో భక్తుల రద్దీ



కదిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న భక్తులు

కదిరి: ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. శ్రావణమాసం.. వరుస సెలవులు.. పెళ్లిళ్ల సీజన్ కావడంతో భక్తులు కిక్కిరిసిపోయారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉన్నారు. జిల్లా వాసులే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

గణేష్ ఉత్సవాలకు శ్రీకారం



వినాయక ఉత్సవాలకు ధ్వజ పూజలు నిర్వహిస్తున్న మేయర్ స్వరూప తదితరులు

అనంతపురం కల్చరల్: ఈనెల 25 నుంచి 29 వరకు జరిగే వినాయక ఉత్సవాలకు శనివారం భూమిపూజతో అంకురార్పణ చేశారు. గణేష్ ఉత్సవ సమితి నేతృత్వంలో స్థానిక సప్తగిరి సర్కిల్‌లోని వినాయక చౌక్ ప్రాంతంలో ఉదయం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో మేయర్ స్వరూప, ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పరుచూరి రమేష్ తదితరులతో వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు చేయించారు. అనంతరం కాషాయ పతాకావిష్కరణ జరిగింది. ఈసారి వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన కళాకారులు సాంకేతిక నైపుణ్యంతో 'పార్వతీ గంగా సంవాదం' కథనాన్ని రూపొందిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా మట్టి వినాయకులనే పూజిద్దాం అనే నినాదంతో నిమజ్జనానికి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను వాడటం లేదని చెప్పారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు నాగన్న, వేణుగోపాల్, బీఎస్ఎన్ఎల్ శీనా, ప్రమోద్‌కుమార్, బీజేపీ నాయకులు లలిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మగువల మనసు దోచే

ముత్యాల పట్టుచీర



ముత్యాల పట్టుచీరను ఆవిష్కరిస్తున్న అన్వర్‌బాషా

ధర్మవరం టౌన్: మారుతున్న ఫ్యాషన్ పోటీ ప్రపంచానికి దీటుగా మగువల మనసు దోచే అందమైన ముత్యాల పట్టుచీరను పట్టణానికి చెందిన డిజైనర్ అన్వర్‌బాషా శనివారం ఆవిష్కరించాడు. చీర మొత్తం ముత్యాలుతో పొందుపరిచి ఉంది. కొంగులో రోజ్ కలర్ ఆకులు, తీగలతో డిజైన్ ఉంది. మధ్యలో ఎరుపు, పచ్చ, లేత నీలం, పసుపు తదితర రంగులతో డిజైన్ వేసి మధ్యలో చిన్నపాటి అద్దాలు, ముత్యాలు పొదిగి ఉన్నాయి. చీరను నలుగురు కార్మికులు 14 రోజుల్లో తయారు చేసినట్లు అన్వర్ తెలిపాడు. ధర రూ.35 వేలుగా నిర్ణయించామన్నారు.

అర్జున్ టెండూల్కర్ సెంచరీ


అనంతపురం న్యూసిటీ: అర్జున్ టెండూల్కర్ సూపర్ సెంచరీతో అనంతపురం జట్టు పటిష్ట స్థితిలో నిలిచింది. శనివారం గుంటూరులోని పెరిచెర్లలో అండర్ –16 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో భాగంగా రెండోరోజు అనంతపురం, విజయనగరం జట్లు తలపడ్డాయి. విజయనగరం ఓవర్‌నైట్ స్కోర్ 88/7తో ఆట ప్రారంభించి 158 పరుగులకు ఆలౌటైంది. దీంతో 'అనంత' జట్టుకు 20 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతపురం రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టానికి 256 పరుగులు చేసింది. జట్టులో టెండూల్కర్ 114, బి.యోగానంద 50, గురురాఘవేంద్ర 28 పరుగులు చేశారు. విజయనగరం బౌలర్లలో హరీష్ 4, దీపుభార్గవ్, వాసు తలా రెండు వికెట్లు పడగొట్టారు.

జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు ప్రారంభం

అనంతపురం న్యూసిటీ: నగరంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి తైక్వాండో సబ్ జూనియర్స్ పోటీలను డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్ శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తైక్వాండోకు మంచి ఆదరణ లభిస్తోందన్నారు. నిత్యసాధన ద్వారానే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. తైక్వాండో సంఘం జిల్లా కార్యదర్శి గురుస్వామి, సీనియర్ క్రీడాకారులు రామ్, గణేష్, రమేష్, కేశవ, బషీర్, తులసి తదితరులు పాల్గొన్నారు.

టీబీ డ్యాం నీటి మట్టం

ప్రస్తుతం	
నీటిమట్టం	: 1616.15 అడుగులు
ఇన్‌ఫ్లో	: 6940 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 000 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 48.433 టీఎంసీలు
గత ఏడాది	
నీటిమట్టం	: 1616.33 అడుగులు
ఇన్‌ఫ్లో	: 15178 క్యూసెక్కులు
ఔట్‌ఫ్లో	: 7368 క్యూసెక్కులు
నీటి నిల్వ	: 48.867 టీఎంసీలు



అనంతపురం | ఆదివారం | ఆగస్టు | 13 | 2017
సాక్షి

అన్నను చూసి అలవాటు చేసుకున్నా



మా అన్నయ్యది ఎడమ చేతి వాటం. అతన్ని చూసి నేను ఎడమ చేతితో రాయడం అలవాటు చేసుకున్నా.. కొత్తలో కాస్త ఇబ్బందిగా ఉన్నా.. రానురాను పనులన్నీ ఎడమ చేతితో చేయడం అలవాటైపోయింది. లెఫ్ట్‌హ్యాండర్‌గానే మిగిలిపోయాను. కొన్ని ఇబ్బందులున్నా ఎడమచేతి వాటం సరదాగా ఉంది.

– డాక్టర్ ఇంతియాజ్, ఫిజియోథెరపిస్టు, ఆదిమూర్తినగర్, అనంతపురం

చిన్నప్పుడు మాన్పించాలని చూశారు



ఎడమ చేతి వాడకం..తొలి రోజుల్లో చాలా ఇబ్బంది పెట్టింది. తల్లిదండ్రులతో పాటు మా మాస్టార్లు లెఫ్ట్‌హ్యాండ్‌ను వాడొద్దనే వారు. మాన్పించడానికి చాలా ప్రయత్నం చేశారు. దాంతో కుడిచేత్తో కూడా రాయడమూ నేర్చుకున్నాను. కానీ పనులన్నీ ఎడమ చేతితో చేసినంత సౌకర్యవంతంగా కుడి చేత్తో చేయలేనేమోననిపిస్తుంది. ఏదేమైనా రెండు చేతులతో పనులు చేసేంత నైపుణ్యం సాధించగలగడం ఆనందంగా ఉంది.

– జి.కృష్ణ, లైబ్రేరియన్, ఆత్మకూరు గ్రంథాలయం

చేతి వాటాన్ని మార్చిన ప్రమాదం



నల్లమాడ: మండలంలోని చౌటకుంటపల్లికి చెందిన ఆర్.శ్యామల.. ఏడేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆడుకుంటూ కిందపడడంతో కుడి చేయి విరిగింది. తల్లిదండ్రులు వెంటనే నాటువైద్యుడితో కట్టు కట్టించారు. ఫలితం లేకపోవడంతో ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించారు. అప్పటికే పరిస్థితి విషమించి, కుడిచేయి ఏ పనీ చేయడానికి వీలులేకుండా మారిపోయింది. అప్పటి నుంచి శ్యామల తన దినచర్యలన్నీ ఎడమ చేతితో చేయడం మొదలుపెట్టింది. తొలుత కాస్త కష్టంగా అనిపించినా.. రానురాను అలవాటైపోయిందని ఆమె అంటున్నారు. ప్రస్తుతం బీమా మిత్రగాను, రైతు మిత్రగాను ఆమె పనిచేస్తున్నారు.

వాటం.. విభిన్నం



సందర్భం: నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

వందమందిలో ఉన్నా కొందరే ఇతరులను త్వరగా ఆకర్షిస్తారు. ఇలాంటి వారిలో ఎడమ చేతి వాటంతో ఉండే వారు ముందు వరుసలో ఉంటారు. విభిన్నమైన శైలితో కనపడే వీరు అందరి దృష్టిని త్వరగా ఆకట్టుకుంటారు. టెస్టోస్టిరాన్ హర్మోన్స్ మెదడులో ఎడమ వైపు ఎక్కువగా ఉండే వాళ్లకే ఎడమ చేతివాటం వస్తుందని వైద్య నిపుణులు అంటున్నారు. వీరికంటూ చరిత్రలో ఓ రోజును కేటాయించడం హర్షణీయం. ప్రపంచంలోని మేధావులు ఎక్కువగా ఎడమచేతి వాటంగలవారేనని ఓ అధ్యయనం వెల్లడించింది. వీరి ప్రత్యేకతను చాటేందుకే ప్రతి ఏటా ఆగస్టు 13న లెఫ్ట్ హ్యాండర్స్ డేగా జరుపుకోవాలని ఐకరాజ్య సమితి తీర్మానించింది. ఈ మేరకు జిల్లాలో లెఫ్ట్ హ్యాండర్స్ డే జరుపుకునేందుకు ఎడమ చేతి వాటం ఉన్న వారంతా ఏకమయ్యారు.

– అనంతపురం కల్చరల్

● కుడి ఎడమైతే..

ఎడమ చేతి వాటం ఎందుకొస్తుందో నిర్దిష్టంగా చెప్పలేమని, అయితే జీన్స్ వల్లనూ, వంశపారంపర్యంగాను చాలా మందిలో ఎడమ చేతి వాటం ఉంటుందని అనంతపురానికి చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బాలాకుమారి అంటున్నారు. కొందరిలో పరిసరాల ప్రభావంతో ఈ అలవాటు ఉంటుంది. ఊహాశక్తి లోను, కంటి చూపులోనూ ఎడమ చేతి వాటం ఉన్న వారు కాస్తా ఇతరుల కంటే ప్రత్యేకంగా ఉంటారు. ముఖ్యంగా కవలల్లో ఒకరికి ఎడమ చేతి వాటం వచ్చే అవకాశముంటుంది. ఈ అలవాటు ఉన్న ఆడవాళ్లు మరింత సామర్థ్యంతో కనబడతారు.

ఇబ్బందులూ ఉన్నాయి

ఎడమ చేతి వాటం వల్ల వారు పడే ఇబ్బందులు చాలానే ఉన్నాయి. మార్కెట్లో ఉత్పత్తయ్యే చాలా వస్తువులు కుడిచేతి వాటం దారులకు అనువుగా ఉంటాయి. ఇలాంటి వాటిలో కత్తెరలు, క్యాన్ ఓపనర్లు, ఎక్కువగా ఉన్నాయి. వీటిని ఉపయోగించడంలో ఎడమచేతి వాటం దారులకు ఇబ్బందులు తప్పవు. కంప్యూటర్ కీ బోర్డులోని నంబర్ కేసును ఉపయోగించాలన్నా, మౌస్ వాడకంలోనూ ఇబ్బంది పడుతుంటారు. అన్నింటి కంటే ఎక్కువగా కెమరా బటన్ కుడివైపు ఉండడం వలన ఫొటోలు సరిగా తీయలేరన్నది చాలా మంది అంటుంటారు.

క్రీడల్లో వీరు మేటి

మహాత్మగాంధీ, అమితాబ్‌బచ్చన్, సచిన్ టెండూల్కర్.. వీరందరూ వేర్వేరు రంగాలకు చెందిన వారైనా, వీరందరికీ ఒకేరకమైన ప్రత్యేకత ఉంది. అదే ఎడమ చేతి వాటం. వీరికి కొన్ని ఇబ్బందులున్నట్టే చాలా ప్రత్యేకతలు కూడా ఉన్నాయి. దానిని చూసి మురిసిపోయే వాళ్లూ ఉన్నారు. అవేమంటే అత్యధిక భాషా పరిజ్ఞానం కలవారు. గణితంలో, ఇంజనీరింగ్‌లో ప్రావీణ్యం కలవారు ఎక్కువగా లెఫ్ట్‌హ్యాండర్సే ఉన్నారు. ప్రధానంగా క్రీడల్లోనూ వీరెక్కువగా రాణిస్తున్నారు. క్రికెట్, టెన్నిస్‌బాల్, బేస్‌బాల్, స్విమ్మింగ్ లాంటి వాటిలో వీరు ప్రత్యేకతను చాటుకుంటున్నారు.

చిన్నప్పటి నుంచే...



రాయదుర్గం అర్బన్:

తనకు చిన్నప్పటి నుంచే ఎడమచేతితో రాయడం అలవాటైందని రాయదుర్గానికి చెందిన కాసుల కృష్ణమోహన్ కుమార్తె తేజస్విని అంటున్నారు. స్థానిక గరల్స్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న తేజస్విని భోజనం మాత్రం కుడి చేత్తో, మిగిలిన అన్ని పనులు ఎడమ చేత్తో చేస్తుంటారు.

ఎడమ చేతి వాటంలో నేర్పరి



మడకశిరరూరల్ :

తనది చిన్నప్పటి నుంచి ఎడమ చేతి వాటమని అంటున్నారు... మడకశిరకు చెందిన ఆంజనేయులు కుమారుడు కె.రామచంద్ర. ఇదే అలవాటు తన కుమారుడు రాజీవ్ శ్రీవాస్తవకు కూడా వచ్చిందని, అతను కూడా పనులన్నీ ఎడమ చేతితోనే చేస్తుంటారని తెలిపారు.

మేధావుల అలవాటు



రొద్దం:

పుట్టినప్పటి నుంచి తాను ఎడమ చేతి వాటంతో రాయడం, ఇతర పనులు చేస్తుండడం అలవాటలని రొద్దం మండల వాసి బి.నారాయణరెడ్డి అంటున్నారు. ప్రపంచంలోని చాలా మంది మేధావులు ఎడమ చేతి వాటం ఉన్న వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.


ఆనందంగా ఉంది



ఎడమ చేతి వాటం రావడమనేది నాకైతే చాలా ఆనందంగా ఉంది. ఎంతమందిలో ఉన్నా నన్ను అందరూ ప్రత్యేకంగా చూస్తుంటారు. చాలా వరకు తల్లిదండ్రులు ఎడమ చేయి వాడొద్దంటారు. కానీ మా పేరెంట్స్ మాత్రమం నన్ను ప్రోత్సహిస్తూ వచ్చారు.

– ముచ్చుకోట రంజిత, నర్సింగ్ విద్యార్థిని, అనంతపురం

ఎడమే బలం



బ్రహ్మసముద్రం:

మండలంలోని వేపలపర్తికి చెందిన కార్పెంటర్ ధనుంజయ ఎడమ చేతి వాటంతో పనులు సునాయసంగా చేస్తుంటారు. ప్రతి పనీ ఎడమ చేతితో చేయడం అలవాటు చేసుకున్నారు. తనకు కుడి చెయ్యి కంటే ఎడమచేతితో పనిచేయడం సౌకర్యవంతంగా ఉంటుందని, ఎడమ చేతి వాటంలోనే బలం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

యామని వర్ణించమూ..

విప్ యామినీబాల దత్తత గ్రామంలో అన్నీ సమస్యలే



గ్రామం: ఆకులేడు
నియోజకవర్గం: శింగనమల
జనాభా: 1,303
ఓటర్లు: 910
దత్తత తీసుకున్నది: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యామినీబాల

వృత్తి రీత్యా ఆమె ఓ ఉపాధ్యాయురాలు. సమాజ పరిణామం.. మార్పులు.. అభివృద్ధి అనే విషయాలపై ఇతరుల కన్నా ఆమెకు కాస్త ఎక్కువగా తెలుసు. ఈ విషయాలన్నీ తన వద్ద చదువుకున్న పిల్లలకు ఆమె నేర్పిన విద్యనే. ఉపాధ్యాయురాలిగా ఉంటే ఈ సమాజాన్ని తాను మార్చలేననుకున్నారో... ఏమో! రాజకీయాల్లో అడుగు పెట్టారు. 2014 సాధారణ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొంది ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించారు. అంతటితో ఆగకుండా విప్ పదవిని సైతం ఆమె దక్కించుకున్నారు. ఆమెనే శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే యామినీబాల. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉన్నా.. తనకు రాజకీయ పట్టాభిషేకం చేసిన శింగనమల నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. ఆఖరుకు దత్తత గ్రామ రూపురేఖలను సైతం మార్చలేకపోయారు. ఈ విషయంపై ఆకులేడు గ్రామస్తులను అడిగితే.. యామని వర్ణించమూ.. మా బాధలు అంటూ వాపోతున్నారు.



ఆకులేడులో డ్రెయినేజీ లేకపోవడంతో రోడ్డుపై నిలిచిన మురుగునీరు



డ్రెయినేజీలు లేకుండానే వేసిన సీసీ రోడ్లు

శింగనమల: నియోజకవర్గంలోని ఆకులేడు గ్రామాన్ని రెండేళ్ల క్రితం ప్రభుత్వ విప్ యామినీ బాల దత్తతకు తీసుకున్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆ సమయంలో స్థానికులకు ఆమె హామీనిచ్చారు. సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సమస్య, పంట సాగుకు హెచ్చెల్సీ నీరు, అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక పింఛన్లు, గృహ నిర్మాణాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్వయం ఉపాధి రంగాలలో నిలదొక్కుకోవాలనే వారికి సబ్సిడీ రుణాల మంజూరు... ఇలా ఒక్కటేమిటీ.. హామీలపై హామీలు గుప్పించారు. రాష్ట్రంలో

టీడీపీ ప్రభుత్వం ఏర్పాటైన ఈ మూడేళ్లలో..

యామినీబాల దత్తతకు తీసుకున్న ఈ రెండేళ్లలో 1,303 మంది జనాభా ఉన్న ఆకులేడు గ్రామంలో తాగునీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం మాత్రమే చేపట్టారు. మిగిలిన హామీలు నీటి మీద రాతలయ్యాయి.

ఆకులేడు.. సమస్యలు బోలెడు

- గ్రామంలో చాలామందికి వ్యక్తిగత మరుగుదొడ్లు లేవు, దరఖాస్తు చేసుకున్నా.. అధికారులు మంజూరు చేయడం లేదనే ఆరోపణలున్నాయి.
- గ్రామంలో ఎటు చూసినా ఒక్క మురికి కాలువ కూడా కనిపించదు.
- మురుగునీటి వ్యవస్థ లేకపోవడంతో నీటి నిల్వలు పెరిగి దోమలు వృద్ధి చెందాయి. విష జ్వరాల బారిన పడి స్థానికులు ఇబ్బంది పడుతుంటారు.
- ఈ ఏడాది మే నెల వరకు తాగునీటి కోసం స్థానికులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షాలు కురవడంతో భూగర్భ జలాలు పెరిగి, కొద్ది మేర నీటి సమస్య తీరింది. అయితే శాశ్వత పరిష్కారం మాత్రం లేదు.
- గృహ నిర్మాణాల కోసం అర్హులైన పలువురు ఎదురు చూస్తున్నారు.
- గ్రామం పక్కనే టైర్లు కాల్చే ఫ్యాక్టరీ ఉంది. ఈ పరిశ్రమ నుంచి విపరీతమైన కాలుష్యం వెదజల్లబడుతోంది. దీంతో స్థానికులు పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే స్పందించకపోవడంతో గ్రామస్తులే నేరుగా రెండు దఫాలుగా కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు.
- గార్లదిన్నె– ఆకులేడు గ్రామాల మీదుగా ఉన్న కాలువకు హెచ్చెల్సీ నీరు విడుదల చేస్తే నాలుగు వేల ఎకరాల అయకట్టు సాగులోకి వస్తుంది. ఆ దిశగా ఎలాంటి చర్యలూ చేపట్టలేకపోయారు.

మా కాలనీ గురించి పట్టించుకోలేదు



ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. ఎర్త్ కారణంగా ఇళ్లకు కూడా కరెంట్ వస్తోంది. దీంతో షాక్‌కు గురవుతున్నాం. ఎన్నిసార్లు విద్యుత్ శాఖ అధికారులకు తెలిపినా.. వారు పట్టించుకోవడం లేదు. వీధి లైట్లు లేవు, మురికి కాలువలూ లేవు.

– లక్ష్మీనారాయణ, ఆకులేడు

పక్కా గృహం మంజూరు చేయలేదు



ఇల్లు లేకపోతే బంధువుల ఇంటిలో బాడుగకు ఉంటున్నాను. గృహ నిర్మాణాల కోసం చాలాసార్లు అర్జీలు ఇచ్చాను. ఇంతవరకూ అతీగతి లేదు. నాలాగే ఇల్లు లేక చాలా మంది ఇబ్బంది పడుతున్నారు.

– నరసింహులు, ఆకులేడు